# ప్రభాత సమాచారం

https: epaper.
prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ శుక్రవారం | 30 మే 2025 | ■ 14 పేజీలు







## 'పొట్టేల్' సినిమాకు గద్దర్ అవార్డు

- నిర్మల్ జిల్లాకు చెందిన సాహిత్ మోత్కూరి దర్శకత్వం వహించిన పొట్టేల్ సినిమా..
- జీటీఎఫ్ఏజే కమిటీలో జెండగూడ వాసికి చోటు

రైతులకు సర్కార్ గుడ్ న్యూస్



### ఎస్సారెస్పీ, కడెం పూడికతీతకు

# రంగం సిద్ధం



**ప్రాజెక్టుకు శనిలా మారిన సిల్ట్ తొలగింపు ప్రక్రియకు శ్రీకారం**

- సాగునీటి ప్రాజెక్టులకు మంచి రోజులు
- రైతాంగంలో వ్యక్తమవుతున్న సంతోషం
- ఇప్పటికే కడెం ప్రాజెక్టు పూడిక తీతకు గ్రీన్ సిగ్నల్
- శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు సర్కారు మోక్షం
- టెండర్ ప్రక్రియ ఖరారు చేసిన రాష్ట్ర సర్కార్
- పనులు దక్కించుకున్న రాజస్థాన్ కంపెనీ ఈథర్
- 20 ఏండ్ల పాటు సిల్ట్ తొలగింపునకు అగ్రిమెంట్
- వంద ఎకరాల్లో ప్రాసెసింగ్, స్టాక్ పాయింట్
- ప్రాసెసింగ్ యూనిట్‌కు అవసరమైన భూమిని సేకరించిన రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు..
- ఇక రెండు పంటలకు పుష్కలంగా సాగునీరు

పూడికతీతకు సమయమిదే!

■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

7లో

"ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులకు మహర్దశ పట్టనుంది. ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల సరిహద్దులో ఉన్న శ్రీరాంసాగర్ ప్రాజెక్టు రెండు దశాబ్దాలుగా సిల్ట్ కారణంగా అన్నదాతకు తీరని నష్టాన్ని కలిగిస్తున్నది. 30 శాతం మేర నీటి వాటాను ప్రాజెక్టులో పేరుకుపోయిన పూడిక రైతాంగానికి అందకుండా చేస్తున్నది. దీని కారణంగా రైతాంగానికి తీవ్రనష్టం జరుగుతున్నది. దీర్ఘకాలంగా ప్రాజెక్టుల్లో నుంచి పూడికతీత తొలగింపు వ్యవహారం చర్చల్లో మాత్రమే ఉంది. కార్యాచరణ దాల్చే విషయంలో గత ప్రభుత్వాలు తీవ్ర నిర్లక్ష్యం చేశాయి. కానీ తాజాగా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అన్నదాతకు అండగా ఉండేందుకు సాగునీటి ప్రాజెక్టులను పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపట్టడం, ప్రాజెక్టుల్లో పేర్కొన్న సిల్ట్ తొలగించడం వంటి చర్యలకు శ్రీకారం చుట్టింది. అయితే ఇప్పటికే నిర్మల్ జిల్లాలోని కడెం ప్రాజెక్టులో పూడిక(సిల్ట్) తొలగింపునకు ఎట్టకేలకు టెండర్ ఖరారైంది. రాజస్థాన్‌కు చెందిన ఈథర్ కంపెనీ 20 ఏండ్ల అగ్రిమెంట్‌తో పనులను దక్కించుకుంది. ప్రాజెక్టులో ఎప్పటికప్పుడు తీసిన పూడిక మట్టిని ప్రాసెసింగ్ చేయనుంది. ఇందుకు ప్రాజెక్టు సమీప ప్రాంతంలో యూనిట్‌ని ఏర్పాటు చేసుకోనుంది. ఇప్పటికే రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు కూడా ప్రభుత్వ స్థలాన్ని గుర్తించారు."






### సింగరేణి వైద్యులూ

# మీ సామర్థ్యం నిరూపించుకోండి

- సింగరేణి కార్మికులకు, వారి కుటుంబాలకు మెరుగైన వైద్య సేవలందించాలి
- ఖర్చుకు వెనకాడకుండా అన్ని వైద్య పరీక్షల యంత్రాలు అందుబాటులో ఉంచాలి
- సింగరేణి ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణ కోసం ఏటా రూ.400 కోట్లు ఖర్చు
- అధికారులు నిర్లక్ష్యం వీడండి ■ సింగరేణి సీఎండీ బలరామ్ నాయక్ కీలక వ్యాఖ్యలు

సింగరేణి కార్మికులకు, వారి కుటుంబ సభ్యులకు వైద్య సేవలు అందించడం కోసం ఖర్చుకు వెనకాడకుండా అన్ని రకాల వైద్య పరీక్షల యంత్రాలు, ఔషధాలు సమకూర్చడానికి యాజమాన్యం సంసిద్ధంగా ఉందని సింగరేణి సీఎండీ బలరామ్ తెలిపారు. ఇప్పటికే ఈ విషయం పలు మార్లు చెప్పానని, అయినప్పటికీ కొన్ని ఏరియా ఆసుపత్రుల నుండి ప్రతిపాదనలు పంపడంలో ఎందుకు శ్రద్ధ వహించడం లేదని సీఎండీ బలరామ్ నాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఆయన సింగరేణి వ్యాప్తంగా ఉన్న అన్ని ఏరియా ఆసుపత్రుల వైద్యాధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.

### తెలంగాణ పోరాట యోధుడు మునీర్



సింగరేణి కార్మికులు, ప్రజల సంక్షేమం, కోసమే జీవితాంతం పరితపించిన ప్రత్యేక రాష్ట్ర పోరాట యోధుడు మునీర్ అని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతీలాల్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఐబీ చౌరస్తాలో సింగరేణి రిటైర్డ్ కార్మికుల ఆధ్వర్యంలో నిర్వహించిన మునీర్ సంస్మరణ సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సింగరేణి గని కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం అధికారులతో తలపడి నిలబడిన గొప్ప ధైర్యశాలి మునీర్ అని ఆయన అన్నారు.

-వివరాలు6

# ఆదివాసీల అంతానికి కేంద్రం కుట్ర




- అటవీ సంపదను సంపన్నులకు దోచిపెట్టే ప్రయత్నం
- ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఆగస్టు 9న ఢిల్లీలో ఉద్యమం..
- ఐటీడీఏలను నిర్వీర్యం చేసిన బీఆర్ఎస్..
- కాంగ్రెస్ పాలనలో పూర్వ వైభవం
- సంస్కృతి, సంప్రదాయాలు కాపాడుకుందాం
- భద్రాది కొత్తగూడెం జిల్లాలో గిరిజన ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే బొజ్జు పటేల్

ఆదివాసీ జాతిని అంతం చేయాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరిగిన తెలంగాణ ఆదివాసీ బునియాధి కార్యకర్తల సమావేశంలో మంత్రి సీతక్కతో కలసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మణిపూర్, అసోం, నాగాలాండ్, ఛత్తీస్గఢ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లోని ఆదివాసీలపై కేంద్ర ప్రభుత్వం పలు ఆపరేషన్‌ల పేరుతో దాడులు చేస్తూ అక్రమ కేసులు పెడుతోందని విమర్శించారు.



## నేడు ఎమ్మెల్సీ కవిత రాక

■ సింగరేణి జాగృతి కమిటీలు ప్రకటించిన తర్వాత మొదటిసారిగా



### కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల

## కమిటీలో పీఎస్సార్‌కు చోటు



### నేరాలకు పాల్పడే వారిపై

## రౌడీషీట్లు తెరవాలి

# సింగరేణి వైద్యులూ మీ సామర్థ్యం నిరూపించుకోండి




- సింగరేణి కార్మికులకు, వారి కుటుంబాలకు మెరుగైన వైద్య సేవలందించాలి
- ఖర్చుకు వెనకాడకుండా అన్ని రకాల వైద్య పరీక్షల యంత్రాలు, ఔషధాలు అందుబాటులో ఉంచాలి
- సింగరేణి ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణ కోసం ఏటా రూ.400 కోట్లు ఖర్చు చేస్తున్న యాజమన్యం
- సింగరేణి సీఎండీ బలరామ్ కీలక వ్యాఖ్యలు..

**మంచిర్యాల, మే 29 (ప్రభాత సమాచారం)**

సింగరేణి కార్మికులకు, వారి కుటుంబ సభ్యులకు వైద్య సేవలు అందించడం కోసం ఖర్చుకు వెనకాడకుండా అన్ని రకాల వైద్య పరీక్షల యంత్రాలు, ఔషధాలు సమకూర్చటానికి యాజమాన్యం సంసిద్ధంగా ఉందని సింగరేణి ఛైర్మన్, ఎండీ ఎన్.బలరామ్ తెలిపారు. ఇప్పటికే ఈ విషయం పలు మార్లు చెప్పానని, అయినప్పటికీ కొన్ని ఏరియా ఆసుపత్రుల నుండి ప్రతిపాదనలు పంపడంలో ఎందుకు శ్రద్ధ వహించడం లేదని సీఎండీ ఎన్. బలరామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఆయన సింగరేణి వ్యాప్తంగా ఉన్న అన్ని ఏరియా ఆసుపత్రుల ప్రధాన వైద్యాధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏరియా ఆసుపత్రుల యాజమాన్యాలు తక్షణమే వారికి కావలసి ఉన్న కనీస వైద్య పరికరాలు, అవసరమైన మందుల ప్రతిపాదనలు పంపించాలని, తన తదుపరి తనిఖీలలో ఏ ఒక్క పరికరం లేదు అనే మాట రాకూడదని హెచ్చరించారు. వార్షిక ప్రణాళిక పేర్లతో సంబంధం లేకుండా ఎప్పటికప్పుడు ఏఏ పరికరాలు కావాలన్నది నిర్ధారించుకొని ప్రతిపాదనలు పంపించాలన్నారు.

ఇప్పటికే ఏరియా ఆసుపత్రులకు వైద్యుల్ని కేటాయించామని, ఇంకా అవసరమైన వైద్యుల్ని, టెక్నీషియన్‌లను సమకూర్చేందుకు యాజమాన్యం సంసిద్ధంగా ఉందన్నారు. చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్న రోగులకు ఏరియా ఆసుపత్రుల్లో వైద్యం అందించే అవకాశం ఉన్నప్పటికీ అలా చేయకుండా వెంటనే హైదరాబాద్ ఆసుపత్రులకు రిఫర్ చేస్తున్నారని, తద్వారా గత మూడేళ్లలో 30 కోట్ల రూపాయలు ఉన్న రిఫరల్ బిల్లులు ఇప్పుడు రూ100 కోట్లకు చేరాయి అన్నారు. కంపెనీ డాక్టర్లు తమ సమర్థతను, నైపుణ్యాన్ని చూపించకుండా ప్రతి చిన్న కేసును రిఫర్ చేయడం ఆశ్చర్యం కలిగిస్తుంది అన్నారు. డాక్టర్లు అంకితభావంతో వైద్య సేవలు అందించాలని, విధి నిర్వహణలో పూర్తి క్రమశిక్షణ పాటించాలని ఆయన కోరారు. సింగరేణి ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణ కోసం యాజమాన్యం ఏటా 400 కోట్ల రూపాయలను వెచ్చిస్తోందన్నారు. హైదరాబాద్‌లోనూ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు దిశగా ప్రయత్నాలు సాగుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో సింగరేణిలో పనిచేస్తున్న వైద్యులంతా పూర్తి అంకిత భావంతో పనిచేయాలని, కార్మికుల నమ్మకాన్ని గెలచుకోవాలని సూచించారు. గతంలో వైద్య సేవలకు నిధుల మంజూరులో అనేక ఆటంకాలు ఉండేవని, కానీ ఇప్పుడు ఎటువంటి కోతలు, తగ్గింపులు లేకుండా నిధులు మంజూరు చేయటానికి యాజమాన్యం సిద్ధంగా ఉందని, ఈ సానుకూల దృక్పథాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత ఆసుపత్రుల యాజమాన్యాలపై ఉందని ఛైర్మన్ పేర్కొన్నారు. కాగా కోవిడ్ వ్యాప్తి జరిగినట్లయితే దానిని ఎదుర్కొనేందుకు అన్ని ఏరియా ఆసుపత్రుల్లో తగిన విధంగా సంసిద్ధమై ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు సత్యనారాయణ రావు (ఈఅండ్ఎం), ఎల్వీ సూర్యనారాయణరావు (ఆపరేషన్స్), కె.వేంకటేశ్వర్లు (పి అండ్ పి, పా), ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్.డి.ఎం.సుభానీ, జీఎం (మార్కెటింగ్) ఎన్.వి.రాజశేఖరరావు, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ రాజ్‌కుమార్ అన్ని ఏరియా ఆసుపత్రుల ముఖ్య అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, మే 29 (ప్రభాత సమాచారం)**

భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సూచించారు. భారత వాతావరణ శాఖ విడుదల చేసిన తాజా నివేదిక ప్రకారం రానున్న నాలుగు రోజులు ఉత్తర తెలంగాణా జిల్లాలలో ముఖ్యంగా నిర్మల్ జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజలు నదులు, వాగులు, వంకల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తగా ఉండాలని కలెక్టర్ సూచించారు. విద్యుత్ తీగలు తెగినట్లయితే లేదా ఇతర ప్రమాదకర పరిస్థితులు ఏర్పడినపుడు వెంటనే సంబంధిత విద్యుత్ శాఖకు సమాచారం ఇవ్వాలని చెప్పారు. అత్యవసర అవసరాల కోసం జిల్లా కంట్రోల్ రూమ్ నంబర్ 63056 46600ను సంప్రదించాలని, రైతులు తమ పంటలను సురక్షితంగా ఉంచేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వర్షాలు అధికంగా కురిసే ప్రాంతాల్లో రెవెన్యూ, పోలీస్, మునిసిపల్, పంచాయతీ, వ్యవసాయ శాఖల అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశాలు జారీచేశారు.

## ఆలయాల అభివృద్ధి ఘనత కేసీఆర్‌దే



**బేల, మే 29 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ హయాంలో ఆలయాలకు నిధులు కేటాయించిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. బేల మండలం సిర్సన్న గ్రామంలో నూతనంగా నిర్మించిన మార్కండేయ స్వామి ఆలయ ప్రారంభోత్సవతో పాటు విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ఆయన పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. అనంతరం అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయానికి రూ.21 వేలను అందజేశారు. ఆలయాల అభివృద్ధికి కోట్ల రూపాయలు ఖర్చు చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికి చెందుతుందన్నారు. ప్రభుత్వ నిధులు ఆలయాలకు కేటాయించడం కేసీఆర్‌కే మాత్రమే సాధ్యమైందని కొనియాడారు. సనాతన హిందూ ధర్మాన్ని మరింత ప్రజలకు చేరువ చేస్తూ యాగాలతో పాటు యజ్ఞాలు చేశారని వివరించారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికం వైపు అడుగులు వేస్తూ, శాంతి స్థాపనతో పాటు మానసిక ప్రశాంతతను అలవర్చుకోవచ్చన్నారు.. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రవుత్ మనోహర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కళ్యాం ప్రమోద్ రెడ్డి, నాయకులు సతీష్ పవర్, విపిన్, మాస్కే తేజీరావు, బాల్ చందర్, దేవన్న, దీపక్ గౌడ్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణులకు మెరుగైన సేవలు అందించాలి



**బోథ్, మే 29 (ప్రభాత సమాచారం)**

గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా పంచాయతీ అధికారి రమేష్ అన్నారు. గురువారం బోథ్ ఎంపీడీవో కార్యాలయాన్ని పంచాయతీ అధికారి సందర్శించారు. ఈ సందర్భంగా పారిశుధ్య పనులను, నర్సరీ, సెగ్రియేషన్‌షెడ్, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, రికార్డులను పరిశీలించారు. గ్రామాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిరంతరం చేపట్టాలని, వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధుల నివారణకు కృషి చేయాలన్నారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించాలన్నారు. అనంతరం మండల కేంద్రానికి వచ్చిన ఆయనకు ఎంపీడీవో కార్యలయంలో పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రమేష్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## పార్టీ కోసం కష్టపడిన ప్రతీ ఒక్కరికి పదవులు

### ముధోల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ నారాయణరావు పటేల్

**ముథోల్, మే 29 (ప్రభాత సమాచారం)**

మొదటినుంచి కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసి, జెండా మోసిన కార్యకర్తలకే పార్టీ పదవుల్లో ప్రాధాన్యత ఉంటుందని ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ నారాయణరావు పటేల్ అన్నారు. గురువారం ముధోల్, బాసర, తానురు, మండలాల కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ వారికి పదవులు వస్తాయని ఇందులో ఎలాంటి అనుమానాలకు తావు లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంచార్జీ మీనాక్షి నటరాజన్ వచ్చినప్పుడు నుండి పార్టీలో మొదటి నుండి ఉన్న వారికే పార్టీ పదవుల్లో, నామినేట్ పదవుల్లో ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. ఈ సమావేశం తేదీ ముందే ప్రకటించినప్పటికీ, కొంతమంది వాయిదా కోసం ప్రయత్నించిటం సరికాదని అన్నారు. ముందుగా ప్రకటించిన ప్రకారమే ఈ సమావేశం పార్టీ ఆదేశానుసారం నిర్వహించినట్లు తెలిపారు. ముధోల్ తానూర్, బాసర మండలాల బ్లాక్, కాంగ్రెస్ కమిటీ, మండల అధ్యక్షులు, కోసం కార్యకర్తలు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వచ్చిన దరఖాస్తుల ఆధారంగా కార్యకర్తల అభిప్రాయం మేరకు పదవులకోసం ఎంపిక చేసిన పేర్లను పార్టీ పెద్దలకు అందజేస్తామన్నారు. సన్న బియ్యం మహిళలకు బస్సు ఫ్రీ, తదితర పథకాలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. ఈ కార్యక్రమంలో ముధోల్, బాసర, తానుర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావుల గంగారెడ్డి, మమ్మాయి రమేష్, మురళి బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ముత్యం రెడ్డి, శంకర్ చంద్రే, ప్రేంనాద్ రెడ్డి, కిషన్, శ్రీనివాస్, చంద్రకాంత్ యాదవ్, అజీజ్,దిగంబర్, నజీబ్, రాంనాద్, నగేష్, ఆయా మండలాల కార్యకర్తలు పాల్గొన్నారు.



## లే-అవుట్లను నిబంధనలకు లోబడి అనుమతించాలి

### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, మే 29 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో భూముల లే-అవుట్ల కొరకు అందిన దరఖాస్తుల సంబంధిత భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిబంధనలకు లోబడి అనుమతించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలో లే-అవుట్ కొరకు అందిన దరఖాస్తు సంబంధిత భూమిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూముల అభివృద్ధి, ఇండ్ల నిర్మాణం, వెంచర్ల ఏర్పాటులో భాగంగా లే-అవుట్ కొరకు అందిన దరఖాస్తులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో నిశితంగా పరిశీలించి నియమ, నిబంధనల ప్రకారం అనుమతులు మంజూరు చేయాలని తెలిపారు. లే-అవుట్ దరఖాస్తు సంబంధిత భూమి నిషేధిత జాబితా, ఎఫ్.టి.ఎల్., బఫర్ జోన్ పరిధిలో ఉన్నది.. లేనిది.. నిర్ధారించుకోవాలని, లే-అవుట్ సమీపంలో చెరువులు, వాగులు ఇతర ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. నిబంధనలకు విరుద్ధం ఉన్నవాటిపై వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ క్రమంలో ప్రభుత్వ భూములు రక్షణ దిశగా చర్యలు తీసుకోవాలని, ఆక్రమిత ప్రభుత్వ భూములను పరిశీలించి చట్టం ప్రకారం చర్యలు తీసుకొని స్వాధీనపర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల జిల్లా రైతుల ఖాతాలలో

# 262 కోట్ల రూపాయల జమ

### మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్





**మంచిర్యాల, మే 29 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 345 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి 320 కేంద్రాలు ద్వారా 24 వేల 705 మంది రైతుల వద్ద నుండి 1 లక్ష 73 వేల 814 టన్నుల వరిధాన్యం కొనుగోలు చేసి సంబంధిత రైతుల ఖాతాలలో 262 కోట్ల 10 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. రైతుల వద్ద నుండి పూర్తి స్థాయిలో నిబంధనల ప్రకారం వరిధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేసిన 205 కొనుగోలు కేంద్రాలను మూసి వేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యమైన వరిధాన్యంను రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి కనీస మద్దతు ధర పొందాలని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రతి రోజు 1 వేయి 500 మంది సిబ్బంది, హమాలీలు యజ్ఞంలా పని చేస్తున్నారని, నిత్యం 4 వేల నుండి 8 వేల టన్నుల ధాన్యం కాంటా చేసి 358 లారీల ద్వారా 2 వేల 500 నుండి 5 వేల టన్నుల ధాన్యం పెద్దపల్లిలోని 110 మిల్లులకు, జిల్లాలోని 20 మిల్లులకు తరలించడం జరుగుతుందని, మిల్లుల వద్ద ధాన్యం దిగుమతి ప్రక్రియ వేగంగా జరుగుతుందని తెలిపారు. ధాన్యం కరీంనగర్‌లోని 68 మిల్లులకు, పెద్దపల్లిలోని 110 మిల్లులకు, జిల్లాలోని 20 మిల్లులకు తరలించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి రోజు దాదాపు 5 కోట్ల రూపాయల నుండి 8 కోట్ల రూపాయలు సంబంధిత రైతుల బ్యాంక్ ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతు ఆటోమెటిక్ యంత్రంతో శుభ్రం చేసి కొనుగోలు కేంద్రాల వద్దకు నిబంధనల ప్రకారం ధాన్యం తీసుకురావాలని, అకాల వర్షాల సమయంలో కేంద్రాలలో అందుబాటులో ఉన్న టార్పాలిన్లను వినియోగించుకోవాలని తెలిపారు. ధాన్యం కొలతలు పరీక్షించి గ్రేడ్-ఎ, సాధారణ రకాలను గుర్తించడం జరుగుతుందని తెలిపారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా కొనుగోలు కేంద్రాలలో తాగునీరు, గోనె సంచులు, టార్పాలిన్లు అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని ఆయన తెలిపారు.




## ముధోల్ ఎస్సైగా భాత్యలు

# స్వీకరించిన బిట్ల పెర్సిస్

**ముధోల్, మే 29 (ప్రభాత సమాచారం)**

ముధోల్ మండలం నూతన ఎస్సైగా బిట్ల పెర్సిస్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో నిర్మల్ జిల్లా షీటీం, భరోసా కేంద్రంలో ఎస్సైగా పనిచేసిన బిట్ల పెర్సిస్ ఇటీవల బదిలీపై ముధోల్‌కు వచ్చారు. ఇక్కడ గతంలో విధులు నిర్వహించిన ఎస్సై సంజీవ్ మరో పోస్టింగ్‌లో నిర్మల్ జిల్లా టౌన్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై బిట్ల పెర్సిస్ మాట్లాడుతూ.. మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు విశేష కృషి చేస్తానని తెలిపారు. ప్రజల సమస్యలను అర్థం చేసుకొని వాటిని త్వరితగతిన పరిష్కరించడానికి అందుబాటులో ఉంటానని, అందులో భాగంగా పోలీస్ స్టేషన్‌ను ప్రజలకు మరింత దగ్గరగా తీసుకురావడానికి ప్రయత్నిస్తానని అన్నారు. పోలీస్ వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం పెంపొందించేలా, నేరాల నివారణకు కఠిన చర్యలు తీసుకుంటానని చెప్పారు. మహిళల రక్షణకు పెద్దపీట వేయనున్నట్లు ఆమె తెలిపారు. సమస్యలుంటే పోలీసులకు ఫిర్యాదు చేయలన్నారు. తద్వారా ముధోల్ ప్రాంతంలో శాంతి భద్రతలు మరింత బలోపేతం అవుతాయని తెలిపారు. ఆమెకు సహచర సిబ్బంది, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎస్సైగా బాధ్యతలు చేపట్టినందుకు పోలీస్ స్టేషన్ సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు.

# నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు



**చెన్నూర్, మే 29 (ప్రభాత సమాచారం)**

వ్యవసాయానికి సంబంధించిన విత్తనాలు, ఎరువులు, మందులు, నకిలీవి విక్రయిస్తే కఠిన చట్టరీత్యా చర్యలు తప్పవని పట్టణ సీఐ దేంవేంద్రరావు హెచ్చరించారు. మంచిర్యాల జిల్లా చెన్నూరు పట్టణంలోని పలు ఫర్టిలైజర్ షాపులను వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా షాపులలో గోదాములలో నిలువ ఉన్న వ్యవసాయ ఉత్పత్తులను, రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు ఎటువంటి రసీదులు లేకుండా వ్యవసాయ ఉత్పత్తులు అమ్మితే చర్యలు తీసుకుంటామని నకిలీ ఎరువులు, విత్తనాలు, మందులు, అమ్మితే షాపులు సీజ్ చేసి షాపు యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని. అత్యధిక లాభాలు గడించాలని ఆశతో పట్టణంలోని కొన్ని ఫెర్టిలైజర్ షాపుల యజమానులు నాసిరకం ఉత్పత్తులను రైతులకు అంటగడుతూ ఎటువంటి రసీదులు లేకుండా అమ్ముతున్నారనే సమాచారం తమ దృష్టికి వచ్చిందని అటువంటి వారిపై నిఘా పెట్టి కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు ప్రక్రియ

# వేగవంతం చేయాలి

### కుమ్రంభీం జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**రెబ్బెన, మే 29 (ప్రభాత సమాచారం)**

ప్రస్తుత అకాల వర్షాలు నేపథ్యంలో జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. గురువారం రెబ్బెన మండ లం ఎడవెల్లి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్‌తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని, గత వారం రోజుల నుం డి వర్షాలు కురుస్తున్నందున ధాన్యం తడవకుండా రైతులకు టార్పాలిన్ కవర్లు అవ సరమైన మేరకు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. తేమ శాతం తక్కువగా ఉన్న ధాన్యాన్ని వెంటనే తూకం వేసి కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు తరలించాలని తెలిపారు. కొనుగోలు ప్రక్రియను జాప్యం చేయకూడదని, రైతులు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని, తీసుకువచ్చిన ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్ర మంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రామకృష్ణ, రెబ్బెన తహసిల్దార్ సూర్యప్రకాష్ రావు, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.



## నిర్మాణ పనులను

# త్వరగా పూర్తి చేయాలి

### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, మే 29 (ప్రభాత సమాచారం)**

ప్రజలకు నిరంతరం తాగునీటిని అందించేందుకు అమృత్ 2.0 పథకం క్రింద చేపట్టిన ట్యాంక్ నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని చెన్నూర్ పట్టణంలో నిర్మిస్తున్న అమృత్ 2.0 నీటి ట్యాంక్ నిర్మాణ పనులను మున్సిపల్ కమీషనర్ మురళీ కృష్ణతో కలిసి సందర్శించి పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మిషన్ భగీరథ పథకం, అమృత్ 2.0 పథకాల ద్వారా ప్రతి ఇంటికి నిరంతరం తాగునీటిని సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ క్రమంలో పట్టణంలో చేపట్టిన అమృత్ 2.0 నీటి ట్యాంక్ నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం మండలంలోని ఆస్నాద్, గంగారం గ్రామాలలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల తహశిల్దార్ మల్లిఖార్జున్తో కలిసి సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. జిల్లాలో ప్రస్తుతం నెలకొన్న అకాల వర్షాల పరిస్థితులలో కొనుగోలు కేంద్రాలలోని ధాన్యాన్ని వెంటనే కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు తరలించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని, సన్న రకం వడ్లు విక్రయించిన రైతులకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల అదనపు బోనస్ అందించడం జరుగుతుందని తెలిపారు. రైతులకు అవసరమైన గోనెసంచులు, టార్పాలిన్లను సమకూర్చడం జరిగిందని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుందని తెలిపారు. నిర్దేశిత లక్ష్యాన్ని పూర్తి చేసిన కొనుగోలు కేంద్రాలను మూసి వేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు పాల్గొన్నారు.



# రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు చేయాలి



### నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్, మే 29 (ప్రభాత సమాచారం)**

జూన్ 2న జరగనున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమన్వయ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర అవతరణ వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఆదేశించారు. వేడుకలకు ప్రజా ప్రతినిధులు, ప్రముఖులను ఆహ్వానించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. వేదికను పూల తో అలంకరించి, ప్రోటోకాల్ నిబంధనల మేరకు సీటింగ్ సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. విద్యార్థుల ద్వారా తెలంగాణ సాంస్కృతిక సంప్రదాయాలు, దేశభక్తి ప్రతిబింబించేలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. వేడుకలకు వచ్చే ప్రజలకు ఇబ్బంది కలగకుండా టెంటులు, షామియానాలు, తాగునీరు, అల్పాహారం, పండ్ల సరఫరా నిరంతరం అందుబాటులో ఉంచాలని సూచించారు. పరిసరాలలో శుభ్రత పాటించాలని, పోలీస్, అగ్నిమాపక శాఖల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. వైద్యశాఖ అత్యవసర మందులతో సహా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని తెలిపారు. రాజీవ్ యువ వికాసం సహా వివిధ ప్రభుత్వ పథకాల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అధికారులు సమన్వయంతో పనిచేసి రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.



# నేరాలకు పాల్పడే వారిపై రౌడీషీట్లు తెరవాలి

■ శాంతిభద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా ఉండాలి ■ పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగ పరిష్కరించాలి
■ బాలికల మిస్సింగ్ కేసుల్లో దర్యాప్తు వేగవంతం చేయాలి ■ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ

**మంచిర్యాల, మే 29 (ప్రభాత సమాచారం)**
నేరాలకు పాల్పడే వారిపై రౌడీషీట్లు, సస్పెక్ట్ షీట్లు తెరవాలని రామగుండం సీపీ అంబర్ కిశోర్ ఝూ పోలీస్ అధికారులకు సూచించారు. గురువారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పోలీస్ అధికారులతో నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. పోలీస్‌స్టేషన్, డివిజన్, జోన్‌ల వారీగా పెండింగ్ కేసులకు సంబంధించి సమావేశాన్ని నిర్వహించారు. నేరస్థుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాలు, చార్జిషీట్‌కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోదైన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, ఆస్తి నేరాలు, ఫోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, రోడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతోపాటు కేసుల పరిష్కారం త్వరగా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, ప్రధానంగా మహిళలపై జరిగే నేరాలకు సంబంధించిన కేసుల్లో దర్యాప్తు వేగవంతం చేయడంతోపాటు నిందితులకు కోర్టుల్లో శిక్షలు పడే విధంగా సాక్ష్యాధారాలను అందజేయాలని సూచించారు. బాలికల మిస్సింగ్ కేసుల్లో అధికారులు వేగంగా స్పందించాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని, దొంగతనాలు జరుగకుండా పోలీస్ అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ విజుబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, చోరీలకు పాల్పడిన నేరస్థులను గుర్తించడంతో పాటు చోరీ సొత్తును స్వాధీనం చేసుకోవడంతో సమయస్ఫూర్తిగా వ్యవహరిస్తూ దర్యాప్తు కొనసాగించాలన్నారు. రౌడీషీటర్లు, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ముందస్తు సమాచారాన్ని సేకరించాలని, కేసులలో పరిశోధన పారదర్శకంగా ఉండాల న్నారు. బక్రీద్ సందర్భంగా ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల్లో అప్రమత్తంగా విధులు నిర్వహించాలని, పీస్ కమిటీ సమావే శాలు నిర్వహించాలని సూచించారు. ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలని సూచించారు. పెద్దపల్లి డీసీపీ కరుణాకర్, అడిషనల్ డీసీపీ(అడ్మిన్) రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ మల్లారెడ్డి, గోదావరిఖని ఏసీపీ రమేష్, పెద్దపల్లి ఏసీపీ కృష్ణ, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, మంచిర్యాల ఏసీపీ ప్రకాష్, బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, ఏసీపీ ప్రతాప్, మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాల సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.



## అత్యవసర పరిస్థితుల్లో 18004251939 నెంబర్‌కు కాల్ చేయండి

### ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, మే 29 (ప్రభాత సమాచారం)**
భారీ వర్షాల కురుస్తున్న నేపథ్యంలో అత్యవసర పరిస్థితుల్లో 18004251939 కంట్రోల్ నెంబర్‌కు కాల్ చేయాలని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఒక ప్రకటనలో తెలిపారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తున్నందున ఏ విధమైన ఆస్తి నష్టం కలగకుండా అధికారులు హెడ్ క్వార్టర్ లోనే ఉండి పర్యవేక్షించాలని, తెలిపారు. వర్షాల కారణంగా ముంపునకు గురయ్యే అవకాశం ఉన్న ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నాలాలో పేరుకుపోయిన చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి డ్రైనేజీ నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలన్నారు. శిథిలావస్థకు చేరిన పాత ఇళ్లు వర్షాలకు నాని కూలిపోయే అవకాశం ఉన్నందున అక్కడ నివసించే వారిని ఖాళీ చేయించాలని, విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్ల వల్ల జరిగే ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు.

# నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

**ముథోల్, మే 29 (ప్రభాత సమాచారం)**
వ్యాపారులు రైతులకు అసలైన విత్తనాలు, ఎరువులు ప్రభుత్వ నిబంధన మేరకు విక్రయించాలని టాస్క్‌ఫోర్స్ బృందం అధికారులు పేర్కొన్నారు. గాంధీగంజులో గురువారం టాస్కోర్స్ అధికారుల బృందం స్థానిక పోలీసుల బందోబస్తుతో విత్తన, రసాయన ఎరువుల విక్రయ దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా దుకాణంలో విత్తనాలు, ఎరువుల విలువలు, సంబంధిత రిజిస్టర్లను పరిశీలించారు. కొనుగోలు చేసిన రైతులకు విధిగా పూర్తిస్థాయి వివరాలతో బిల్లులను అందజేయాలన్నారు. ఎక్కడైనా నకిలీ విత్తనాలు ఎరువులు ఇంకా ఇస్తే స్థానిక వ్యవసాయ శాఖ అధికారులకు,



పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

# కలెక్టరేట్‌లో ధాన్యం బస్తాతో రైతు నిరసన



### ధాన్యం తూకం వేయడం లేదంటూ ఆవేదన

**నిర్మల్, మే 29 (ప్రభాత సమాచారం)**
అన్నదాతల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని, సకాలంలో వడ్లు కొనకపోవడంతో.. అకాల వర్షాలకు ధాన్యం తడిసి ముద్దవుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం, అధికారుల తీరుపై రైతులు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. నిర్మల్ జిల్లా లక్ష్మణచాంద మండలం బాబాపూర్ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి 15 రోజులవుతుంది. అయినప్పటికీ రైతుల నుంచి ధాన్యం సేకరించలేదు. దీంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు రైతులు. వరి ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలని కోరుతూ నిర్మల్ జిల్లా కలెక్టర్ ఆఫీసులో ధాన్యం బస్తాతో అన్నదాత నిరసన తెలిపాడు. బస్తాకు 41 కిలోలు తూకం వేస్తున్నారని.. అకాల వర్షంతో ధాన్యం తడిసిపోయి మొలకలు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధాన్యం ఎప్పుడు తూకం వేస్తారో అని ప్రతీ రోజు కంటిమీద కునుకులేకుండా ఉంటున్నామన్నారు. కలెక్టర్ స్పందించి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలన్నారు.



## 31 వరకే జొన్నల కొనుగోలు

**నిర్మల్, మే 29 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లాలో ప్రభుత్వ ఆదేశాల మేరకు జొన్నల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఈనెల 31 వరకు మాత్రమే జొన్నల కొనుగోలు నిర్వహించడం జరుగుతుందని మార్క్‌ఫెడ్ ఉమ్మడి జిల్లా అధికారి ప్రవీణ్ రెడ్డి తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 28 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి 72 36 మంది రైతుల వద్ద నుంచి జొన్నల కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని ఆయన తెలిపారు. కొనుగోలు కేంద్రంలో ఉన్న జొన్నాలను ఈనెల 31 లోపు తూకం వేయడం జరుగుతుందని ఆ తర్వాత ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను మూసివేయడం జరుగుతుందని వివరించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలన్నారు.

## మహిళల భద్రతకే.. మొదటి ప్రాధాన్యత

**నిర్మల్, మే 29 (ప్రభాత సమాచారం)**
మహిళల భద్రతకు పోలీస్ శాఖ ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ రక్షణ కల్పిస్తుందని షీటీం ఎస్ఐ నర్సయ్య తెలిపారు. గురువారం పట్టణంలోని నారాయణ స్కూల్ లో ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న శిక్షణ తరగతులు మహిళల విద్యార్థుల భద్రతపై అవగాహన కల్పించారు. పోక్సో చట్టాల మీద, చైల్డ్ మ్యారేజ్, జువెనైల్ చట్టాల మీద గంజా గస్తి ప్రోగ్రామ్ గురించి టీచర్స్ కి అవగాహన కల్పించి, వాళ్ళు పిల్లలకు అవగాహన కల్పించే విధంగా షీటీం ఎస్ఐ నర్సయ్య అవగాహన కల్పించడం జరిగింది. నిర్మల్‌లో గంజా పూర్తిగా రూపుమపడానికి ప్రతి ఒక్క టీచర్ తమవంతు సహకారం చేస్తూ సమాచారం ఉన్న లేదా తమ వద్ద చదువుకునే పిల్లల నడవడిక అనుమానాస్పదంగా ఉంటే వెంటనే 871265 95 99 నంబర్‌కి సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సయ్య ఎస్ఐ, షిటీం సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ చేసిన పనులను రద్దు చేయడమే పనా..?

### బీఆర్ఎస్ ఆనవాళ్లు చెరపలేవంటూ ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావుపై మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు ధ్వజం



**లక్షెట్టిపేట, మే 29 (ప్రభాత సమాచారం)**
గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను ప్రస్తుత ఎమ్మెల్యేగా రద్దు చేయడమేనా నీ పని అంటూ ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావుపై మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు ధ్వజమెత్తారు. గురువారం లక్షెటిపేట మున్సిపాలిటీలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు ప్రభుత్వ ఆసుపత్రి, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డ్, మినీ స్టేడియం పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ... ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆరుగ్యారంటీల హామీతో అధికారంలోకి వచ్చి నెలలు గడుస్తున్న హామీలను మాత్రం నెరవేర్చడం లేదన్నారు. గత బీఆర్ఎస్ హయాంలో ప్రారంభించిన పనులనే స్థానిక ఎమ్మెల్యే పరిశీలిస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారె కానీ కొత్తగా వారు ప్రజలకు చేసిందేమిలేదన్నారు. పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో సుమారు 297 పనులను రూ. 30 కోట్లతో చేపట్టి పూర్తి చేసే క్రమంలో నేడు ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఆయా పనులను రద్దు చేయాలని అధికారులను బెదిరించడం ఎంతవరకు న్యాయమన్నారు. ముఖ్యంగా టెండర్లు లేకుండా ఎక్కువ మొత్తానికి పనులు చేపట్టి ప్రతి పనిలో 5 శాతం కమీషన్ తీసుకుంటున్న ఎమ్మెల్యేగా ప్రేమ్ సాగర్‌రావు చరిత్రలో నిలిపోతారని ఏద్దేవా చేశారు. దోచుకో, దాచుకో అనే రీతిలో ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు పనులు ఉన్నాయని మండిపడ్డారు. ప్రభుత్వ ఆసుపత్రి, ఇంటిగ్రేటెడ్ మార్కెట్,అంబేద్కర్ చౌరస్తా నుంచి గోదావరి వరకు రోడ్, పలు సీసీ రోడ్లు, సెంట్రల్ లైటింగ్, కమ్యూనిటీ హాల్స్‌కు నిధులు ఇవన్నీ బీఆర్ఎస్ ప్రభుత్వం చేయలేదా? అని సూటిగా ప్రశ్నించారు. రైతులకు వడ్లలో కోత, కరెంటు కోతలను ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే రోజుల్లో మళ్ళీ బీఆర్ఎస్ జెండా ఎగురవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇంటిగ్రెటెడ్ మార్కెట్‌ను వెంటనే అందుబాటులోకి తెచ్చి వ్యాపారులకు మేలు చేయాలన్నారు. ఎమ్మెల్యే అనాలోచిత నిర్ణయాల వలన ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ నల్మాస్ కాంతయ్య, మాజీ వైస్ చైర్మన్ శ్రీనివాస్, మండల అధ్యక్షులు చుంచు చిన్నయ్య, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ తిప్పని లింగయ్య, కేతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గోవుల అక్రమ రవాణాపై కఠినంగా వ్యవహరించాలి

■ నిర్మల్ జిల్లా ఎస్పీ జానకీ షర్మిల ■ జాతీయ రహదారులపై ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్‌ల తనిఖీ
■ రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు ■ బక్రీద్ పండగకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు



**నిర్మల్, మే 29 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లాలో బక్రీద్ పండుగ నేపథ్యంలో అక్రమంగా గోవుల తరలింపు అడ్డుకున్నందుకు జిల్లాలో ఏడు చెక్ పోస్ట్‌లను ఏర్పాటు చేసినట్టు ఎస్పీ జానకి షర్మిల తెలిపారు. గురువారం నిర్మల్ జిల్లాలో సరిహద్దు ప్రాంతాలతో పాటు జాతీయ రహదారులపై ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్‌లను పరిశీలించి సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నిర్మల్ జిల్లాలో గోవుల అక్రమ రవాణాను అరికట్టడానికి జిల్లా, సరిహద్దులో 07 చెక్ పోస్టులు ఏర్పా టు చేయడం జరిగింది. నిరంతర పర్యవేక్షణలో వుండేవిధంగా ప్రత్యేక చెక్ పోస్టులలో పోలీసు, పశుసంవర్ధక శాఖ సిబ్బందితో షిఫ్ట్‌ల వారిగా సమన్వయంతో విధులు నిర్వహించడం జరుగుతుందన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం ముందస్తు చర్యలలో భాగంగా గోవుల రవాణా విషయంలో వివాదాలు తలెత్తకుండా ప్రత్యేక చెక్ పోస్టులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆవులు, దూడలను రవాణా చేసేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు ఆదేశించారు. గోవులను రవాణాచేసే ప్రతి వాహనానికి తగు నిర్ధారిత ప్రమాణిక పత్రాలు ఉండాలని స్పష్టం చేశారు. సరిహద్దు రాష్ట్రాల నుండి రవాణా అయ్యే గోవుల విషయంలోనూ నియమ, నిబంధనలను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. సామాజిక మాధ్యమాల ద్వారా మత సామరస్యానికి భంగం కలిగించే విధంగా విద్వేషాలు, రెచ్చగొట్టే, అసభ్యకర పోస్టులు పెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు జిల్లా ముఖ్య కార్యాలయంలో సోషల్ మీడియా సెల్ పరిశీలన చేస్తుంటారని తెలిపారు. చెక్ పోస్టుల తనిఖీలే కాకుండా జిల్లా కేంద్రంలో సైతం ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తారని ఎస్పీ వెల్లడించారు.

**రెచ్చగొట్టే పోస్టులు పెట్టొద్దు..**

పండుగల సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో సామాజిక మాధ్యమాలలో మత సామరస్యానికి భంగం కలిగించేలా, విద్వేషాలు రెచ్చగొట్టేలా, అస భ్యకర పోస్టులు పెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ వార్నింగ్ ఇచ్చారు. అంతే కాకుండా జిల్లా ముఖ్య కార్యాలయంలో సోషల్ మీడియా సెల్ ప్రత్యేకంగా పరిశీలన చేస్తుంటారని తెలిపారు.

**కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు...**

బక్రీద్ పండగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అవసరమైన చోట్ల ముందస్తుగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. మత పెద్దలతో పీస్ కమిటీ సమావేశాలు నిర్వహించి, భద్రతా పరంగా ఎలాంటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా ప్రజలందరూ పోలీసు సిబ్బందికి సహకరించాలన్నారు.




### ప్రభుత్వ పాఠశాలల్లో
## నాణ్యమైన విద్య

**ఆదిలాబాద్, మే 29 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు మౌలిక వసతులు కల్పిస్తున్నామని ఆదిలాబాద్ డీఈవో శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాల బలోపేతం లక్ష్యంగా" టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఎన్రోల్మెంట్ జీపుజాత కార్యక్రమాన్ని ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించారు.కార్యక్రమానికి డీఈవో ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. సంఘం ఆధ్వర్యంలో బడి బాట నిర్వహించడం అభినందనీయమ న్నారు. పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.

### జూన్ 3 నుంచి టెన్త్
## సప్లిమెంటరీ పరీక్షలు



**మంచిర్యాల, మే 29 (ప్రభాత సమాచారం)**

జూన్ 3 నుంచి 10వ తరగతి సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తున్నామని, ఈ మేరకు అవసరమైన ఏర్పాటు చేస్తున్నామని డిఇఓ యాదయ్య గురువారం తెలిపారు. 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 వరకు పరీక్షలు కొనసాగుతాయన్నారు. ఆయా సబ్జెక్టుల్లో ఫెయిల్ అయిన వారి కోసం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఒకే పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## బెజ్జూర్ తహసీల్దార్‌గా రామ్మోహన్

**బెజ్జూర్, మే 29 (ప్రభాత సమాచారం)**

బెజ్జూర్ తహసీల్దార్‌గా రామ్మోహన్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ తహసీల్దార్‌గా పనిచేసిన భూమేశ్వర్ కెరమెరి తహసీల్దార్‌గా బదిలీ అయ్యారు. జిల్లాలో పనిచేస్తున్న పలువురు తహసీల్దార్లను బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో బదిలీ అయిన తహసీల్దార్లు బాధ్యతలు స్వీకరించారు.



## నూతన షావెల్‌కు 'ఆపరేషన్ సిందూర్' పేరు



**రెబ్బెన, మే 29 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి ఏరియాలోని కైరిగూడ ఓసీపీలో నూతన షావెల్‌కు సింగరేణి అధికారులు 'ఆపరేషన్ సిందూర్'గా నామకరణం చేశారు. ఈ యంత్రాన్ని గురువారం ఏరియా జీఎం విజయ భాస్కర్ రెడ్డి ప్రారంభించారు. బెల్లంపల్లి ఏరియాలో మెరుగైన ఉత్పత్తి లక్ష్యాలు సాధించేందుకు యంత్రాలను సమర్థవం తంగా వినియోగించుకోవాలన్నారు. యంత్రాల పనితీరును ఎప్పటిప్పుడూ పర్యవేక్షించాల న్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ గోలేటి బ్రాంచి కార్యదర్శి ఎస్. తిరుపతి, కైరిగూడ ఓసీపీ ప్రాజెక్టు అధికారి నరేందర్, ఎస్వోటూజీఎం రాజమల్లు, ఏరియా ఇంజినీర్ రామనాథం, సెక్యూరిటీ అధికారి ఉమాకాంత్, ప్రాజెక్టు ఇంజినీర్ వీరన్న, మేనేజర్ శంకర్ పాల్గొన్నారు.

## లారీల కొరతతో ట్రాక్టర్లలో ధాన్యం తరలింపు




**నిర్మల్, మే 29 (ప్రభాత సమాచారం)**

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తూకం వేసినప్పటికీ లారీల కొరత కారణంగా రైస్ మిల్లర్లకు తరలించడంలో జాప్యం జరుగుతుండడంతో రైతులు తమ ట్రాక్టర్లను వినియోగించి మిల్లులకు ధాన్యాన్ని తరలిస్తున్నారు. జిల్లాలోని సోన్, మమాడ, లక్ష్మణచందా, దిలావర్‌పూర్, నర్సాపూర్, కుంటాల, సారంగాపూర్ తదితర మండలాల్లో రైతులు వ్యవసాయానికి వినియోగించే ట్రాక్టర్లలో ధాన్యాన్ని తూకం వేయించుకొని స్వచ్ఛందంగా రైస్ మిల్లులకు తీసుకెళ్తున్నట్టు తెలిపారు. గత మూడు, నాలుగు రోజులు వర్షాలు కురుస్తుండడంతో ధాన్యం తడిసిపోతుందని, కొనుగోలు కేంద్రాలు బురదమయంగా మారడంతో లారీలు రాకపోవడం వచ్చిన లారీలు కొనుగోలు కేంద్రా నికి వెళ్లలేకపోవడం వంటి కారణాలతో అధికారులు ట్రాక్టర్లకు అనుమతి ఇచ్చారు. దీంతో రైతులు స్వచ్ఛందంగా ధాన్యాన్ని తూకం వేయించుకొని ట్రాక్టర్లలో మిల్లులకు తరలిస్తున్నారు.



## కవిత టార్గెట్ కేటీఆర్

■ విలీన అవసరం బీజేపీకి లేదు
■ రాబోయే ఎన్నికల్లో ఒంటరిగానే వెళ్తాం
■ బీజేఎల్పీ నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**నిర్మల్, మే 29 (ప్రభాత సమాచారం)**

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఆవేదన మొత్తం కేటీఆర్ మీదే ఉన్నదని, ఆమె త్వరలోనే కేసీఆర్ కు మరో లేఖను రాబోతోంది. కవిత పూర్తిగా ఫ్రస్టేషన్‌లో ఉండి మాట్లాడుతున్నారని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. 'బీజేపీలో ఇతర పార్టీలను విలీనం చేసుకునే అవసరం లేదు. రానున్న ఎన్నికల్లో బీజేపీ రాష్ట్రంలో ఒంటిరిగానే అధికారంలోకి వస్తుంది. పదవులు, ఆస్తులు కేటీఆర్కే ఇస్తున్నారనే ఆందోళన కవితలో ఉన్నది. ఆమె ఎవరి డైరెక్షన్‌లో వెళ్తుందో కాంగ్రెస్ నేతలే చెప్పాలి. కవిత పార్టీకి రాసిన లేఖలో తనకు జరిగిన అన్యాయాన్ని స్పష్టంగా ప్రస్తావించారు. బీఆర్ఎస్ పార్టీలో తన పాత్రను పూర్తిగా విస్మరిస్తున్నారనే అభిప్రాయం ఆమెలో ఉన్నది. కేటీఆర్కు వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఇచ్చినట్లే తనకూ ఇవ్వాలన్నది ఆమె ఆవేదన. ట్రబుల్ షూటర్‌గా గుర్తింపు పొందిన కేసీఆర్ ఇప్పుడు తానే ట్రబుల్స్‌లో చిక్కుకున్నారు. పార్టీ క్యాడర్ సందిగ్ధంలో ఉన్నది. వారి నమ్మకం రోజు రోజుకీ తగ్గిపోతుంది. కవిత మాట్లాడుతున్నది ఆమె సొంత ఎజెండా ప్రకారం. అది బీఆర్ఎస్‌లో విభేదాలు పెరుగుతున్నందుకు సంకేతం. బీఆర్ఎస్ పూర్తిగా పతనమవుతోంది. మచ్చలేని నేతలంతా బీజేపీ వైపే చూస్తున్నారు. బీఆర్ఎస్ నాలుగు స్తంభాలాటల మధ్య కూలిపోబోతోంది. పదవులు, ఆస్తుల కోసమే అంతర్గత పోరు నడుస్తోంది. కవిత కూడా పార్టీ నుండి బయటకువెళ్లాలని చూస్తున్నారు. ఇక కవిత సొంత పార్టీ పెడతారని ప్రచారం జరుగుతోందని అది ఆమె ఇష్టం అని ఏలేటి అన్నారు. కవిత పార్టీ పెట్టినంత మాత్ర బీజేపీకి ఎటువంటి నష్టం ఉండదన్నారు. బీఆర్ఎస్ మునిగిపోయే నావ అని, అందుకే కవిత తన సొంత ఎజెండాతో పార్టీ పెడుతున్నట్లు ప్రచారం జరుగుతోందన్నారు. కవిత పార్టీ పెడితే నష్టపోయేది వాళ్లేనన్నారు. బీజేపీ ఒంటరిగా తెలంగాణలో అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

# నిరుద్యోగుల ఉపాధికే రాజీవ్ యువ వికాసం

**నిర్మల్, మే 29 (ప్రభాత సమాచారం)**

నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేలా రాజీవ్ యువ వికాసం పథకాన్ని పటిష్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో రాజీవ్ యువ వికాసం పథకంపై సంబంధిత శాఖల అధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. శాఖల వారీగా లబ్ధిదారుల జాబితాపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా యువతకు నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. అర్హులైన యువతను ఎంపిక చేసి, వారిని తగిన శిక్షణా కార్యక్రమాల ద్వారా అభివృద్ధి చేయాలన్నారు. ప్రతి శాఖ కూడా పరస్పర సమన్వయంతో పని చేసి ఈ పథకం ప్రయోజనాలు అర్హులకూ అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజు శాఖల వారీగా లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో ఆర్డీఓ రత్న కళ్యాణి, కోమల్ రెడ్డి, జెడ్పి సీఈఓ గోవింద్, సంక్షేమ శాఖల అధికారులు శంకర్, అంబాజీ, శ్రీనివాస్, మోహన్, ఎల్‌డిఎం రాంగోపాల్ పాల్గొన్నారు.





## ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పురస్కారాలు

**మంచిర్యాల, మే 29 (ప్రభాత సమాచారం)** 2024-25 విద్యా సంవత్సరంలో పది, ఇంటర్ వార్షిక పరీక్ష ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను పెరిక ఉద్యోగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. గురువారం ఓవర్ బ్రిడ్జి సమీపాన గల శిశుమందిర్ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ రమణ, విద్యా సంస్థల అధినేత తిరుపతిలు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు మెమొంటోలు అందజేసి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో పెరిక ఉద్యోగ సంక్షేమ సంఘం అధ్య క్షుడు పెట్టం తిరుపతి, ప్రధాన కార్యదర్శి అంకతి తిరుపతి, కార్యవర్గ సభ్యులు తోట తిరుమలేష్, గోళ్ల రామన్న, ఆకిరెడ్డి శంకర్, అంకతి మల్లేష్, సభ్యులు ముత్యం బుచ్చన్న, ముత్యం నారాయణ, ముత్యం నాగవర్మ, కందుల తిరుపతి, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు హాజరయ్యారు.

## జూన్ 6లోపు ప్రజలు ఫిర్యాదులు పంపాలి

**ఆదిలాబాద్, మే 29 (ప్రభాత సమాచారం)** తపాలా సేవలకు సంబంధించి ఫిర్యాదుల పరిశీలనకు జూన్ 17న మధ్యాహ్నం 3 గంటలకు గూగుల్ మీట్ ద్వారా పరిష్కార వేదిక ఉంటుందని ఉమ్మడి జిల్లా తపాలా పర్యవేక్షకుడు గుంపు స్వామి తెలిపారు. సిబ్బంది, సేవల వ్యవహారాలు, న్యాయస్థానాల్లో పెండింగులో ఉన్న కేసులకు సంబంధించిన ఫిర్యాదులు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లాకు చెందిన ప్రజలు తమ ఫిర్యాదులను జూన్6లోపు పంపాలన్నారు. ఫిర్యాదులో ఫోన్ నంబర్, ఈ-మెయిల్ ఐడీ, ప్రస్తుతం నివసిస్తున్న చిరునామా తప్పకుండా పొందుపరచాలన్నారు.

## టీయూడబ్ల్యూజే 143 యూనియన్ రజతోత్సవ పోస్టర్ల ఆవిష్కరణ



**బెల్లంపల్లి, మే 29 (ప్రభాత సమాచారం)** బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గురువారం మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య టీయూడబ్ల్యూజే 143 జర్నలిస్టు యూనియన్ రజతోత్సవం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈనెల 31న హైదరాబాద్ జలవిహార్‌లో యూనియన్ మహాసభ జరగనుంది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ యువజన నాయకులు అరుణ్, గోపి, జర్నలిస్టులు శ్రీనివాస్, రమేష్, వెంకటేష్, రవీందర్, వేణుగోపాల్, తిరుపతి పాల్గొన్నారు.

## 2 నుంచి స్లాట్ బుకింగ్ అమలు

**బోథ్, మే 29 (ప్రభాత సమాచారం)** సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జూన్ 2వ తేదీ నుంచి స్లాట్ బుకింగ్‌లు అమలులోకి వస్తాయని ఇన్చార్జి సబ్ రిజిస్ట్రార్ వివేక్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 1:30 వరకు 24 స్లాట్లు, మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు 24 స్లాట్లు మొత్తం రోజుకు 48 స్లాట్లు అందుబాటులో ఉంటాయని తెలి పారు. బుకింగ్ చేసుకున్న వారికి త్వరలోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ మొదలవుతుందని అన్నారు.

# తెలంగాణ పోరాట యోధుడు మునీర్

### సంస్కరణ సభలో మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ మోతిలాల్



**మంచిర్యాల, మే 29 (ప్రభాత సమాచారం)** సింగరేణి కార్మికులు, ప్రజల సంక్షేమం, కోసమే జీవితాంతం పరితపించిన ప్రత్యేక రాష్ట్ర పోరాట యోధుడు మునీర్ అని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతీలాల్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో ఐబీ చౌరస్తాలో సింగరేణి రిటైర్డ్ కార్మికుల ఆధ్వర్యంలో జరిగిన మునీర్ సంస్కరణ సభకు మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. నాయకులు, కార్మికులు మునీర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళిలర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గని కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం అధికారులతో తలపడి నిలబడిన గొప్ప ధైర్యశాలి మునీర్ అని ప్రసంశించారు. సింగరేణి సకల జనుల సమ్మె విజయవంతం కావడానికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. సింగరేణి కార్మికులు, నాయకులు మునీర్‌ను ఆదర్శంగా తీసుకొని సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. నిజాయితీతో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కార్మికుల, పేదల పక్షాన నిలబడ్డరని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డీటీవో సంతోష్ కుమార్, సింగరేణి రిటైర్డ్ కార్మికులు యాదిరెడ్డి, వెంకట్రాజం, సందాని, లచ్చన్న, మొహియుద్దీన్, దమ్మల శ్రీనివాస్, జలాలుదీన్, తాజ్, రాయమల్లు, రాజేందర్, జనార్ధన్ పాల్గొన్నారు.

## రసాయన ఎరువులను తక్కువ వాడాలి



**బజార్‌హత్నూర్, మే 29 (ప్రభాత సమాచారం)** రైతులు పంటలకు రసాయన ఎరువులను తక్కువ మోతాదులో వాడి ఖర్చులను తగ్గించుకోవాలని కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్త డాక్టర్ రాజశేఖర్ తెలిపారు. గురువారం మండలంలోని ధర్మపురి గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారులతో కలిసి నిర్వహించారు. శాస్త్రవేత్తలు రాజశేఖర్, శివ చరణ్ రైతులతో మాట్లాడుతూ విత్తనాలను 60 నుంచి 70 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు అయిన తరువాతనే విత్తుకోవాలని సూచించారు. పత్తి పంటలో గులాబీ రంగు పురుగు, కాయకుళ్లు, సోయాబీన్, పంటలో కాండపు ఈగ, పెంకు పురుగు, మొక్కజొన్న పంటలు కత్తెర పురుగు, శనగ లో ఎండు తెగులు, కందిలో మారుకా మచ్చల పురుగు నివారణ చర్యల గురించి రైతులకు వివరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీసాదీ, వ్యవసాయం విస్తరణాధికారి, వెటర్నరీ అసిస్టెంట్, రైతులు పాల్గొన్నారు.



## పంట నష్టపోయిన పొలాలను పరిశీలించిన అధికారులు

**బేల, మే 29 (ప్రభాత సమాచారం)** మండలంలోని సిర్సన్న గ్రామంలో అకాల వర్షాలకు తడసి ముద్దయినా నువ్వుల పంట పొలాలను గురువారం మండల వ్యవసాయ శాఖ అధికారి సాయి తేజా రెడ్డి, వ్యవసాయ విస్తీరణ అధికారి రమణ క్షేత్ర స్థాయిలో పంటలను పరిశీలించారు. పంట నష్టం ఎంత మేరకు వాటిల్లిందో రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి సాయి తేజా రెడ్డి మాట్లాడుతూ అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతుల వివరాలను జిల్లా వ్యవసాయ అధికారి దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు. రైతులు విత్తనాలు విత్తుకోవడానికి ఇంకా సమయం ఉన్నందున తొందరపడి విత్తనాలను విత్తు కొవ్వదని సూచించారు. విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు నాణ్యమైన విత్తనాలను కొనాలని, విత్తనాల ప్యాకెట్‌పైన గడువు తేదీలను చూసి రైతులు కొనుగోలు చేయాలని సూచించారు. ఇతర రాష్ట్రాల నుంచి అనుమతి లేని విత్తనాలు ఎవరైనా అమ్మితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## అంధ విద్యార్థికి ఆర్థిక సాయం



**ఇంద్రవెల్లి, మే 29 (ప్రభాత సమాచారం)** మండలంలోని ముత్నూరు గ్రామానికి చెందిన మస్కే నితేష్ అనే అంధ విద్యార్థికి గ్రామస్థులు చేయూతను అందించారు. హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు కళాశాలలో చదువుకుంటూ కళాశాల హాస్టల్లో ఉంటున్న అతడు ఫీజు చెల్లించాల్సి ఉండగా ఆర్థిక పరిస్థితి బాగాలేక డబ్బులు చెల్లించలేకపోయాడు. విషయం తెలుసుకున్న గ్రామస్థులు దుర్వా సంతోష్, జైస్వాల్ మనోజ్ ఆర్థిక సహాయాన్ని విద్యార్థి నితేష్ కు అందజేసి అండగా నిలిచారు. చదవాలనే ఆకాంక్ష ఉన్న విద్యార్థికి ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు చేయూతను అందించాలని గ్రామస్థులు కోరారు. కార్యక్రమంలో రాజు, మనోజ్ పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమానికి కేంద్రం పెద్దపీట

**ఆదిలాబాద్, మే 29 (ప్రభాత సమాచారం)** రైతుల సంక్షేమం కోసం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని కిసాన్ మోర్చా ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు దయాకర్ అన్నారు. కేంద్ర క్యాబినెట్ ఖరీఫ్ సీజన్ పంటలకు మద్దతు ధర గణనీయంగా పెంచిందని పేర్కొన్నారు. మద్దతు ధర పెంపుపై గురువారం ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ప్రధాని మోడీ ఫ్లెక్సీకి రైతులతో కలిసి పాలాభిషేకం చేశారు. రైతు సంక్షేమమే పరమావధిగా పీఎం నరేంద్ర మోడీ ముందుకు సాగుతున్నారన్నారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా నాయకులు రవీందర్, విఠల్, కార్తీక్, నాగోరావ్, సత్యం, నారాయణ, రాము, జైతు, షేకు పాల్గొన్నారు.



## కొమురం భీమ్ చౌక్ కుదించడం అవమానించడమే

**ఆదిలాబాద్, మే 29 (ప్రభాత సమాచారం)** కొమురం భీమ్ చౌక్‌ను కుదించడం కొమరం భీం అవమానించడమేనని తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు గోడం గణేష్ అన్నారు. గురువారం ఆదిలా బాద్ జిల్లా కేంద్రంలోని కొమురం భీం చౌక్ ను కుదించ డంపై నిరసన వ్యక్తం చేశారు. కొమురం భీమ్ చౌక్ ను ఆదివాసీలతో చర్చించకుండానే కుదిస్తున్నారని ఇది హేయమైన చర్య అని సర్కిల్ అలాగే ఉంచి ఆదివాసి సంఘాలతో చర్చించాలని డిమాండ్ చేశారు.

## పోడు భూముల సాగుదారులకు పట్టాలు ఇవ్వాలి

**బెజ్జూర్, మే 29 (ప్రభాత సమాచారం)** పోడు భూముల సాగుదారులకు పట్టాలు అందించాలని కుమ్రంభీ అసిఫాబాద్ జిల్లా బీఆర్ఎస్ బెజ్జూరు మండల నాయకులు ఎఫ్ఆర్ఓకు వినతిపత్రం అందజేశారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పోడు భూముల సాగుదారులకు పట్టాలు అం దించి ఆదుకుందని, పోడు భూములపై సాగు చేస్తున్న గిరిజన, గిరిజనేతర రైతులు ఎదుర్కొంటున్న సమస్య లను పరిష్కరించి, సాగు కొనసాగించే అవకాశం కల్పించాలని కోరారు. అటవీ శాఖ అధికారులు సానుకూలంగా స్పందించి, రైతులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బెజ్జూరు మండల నాయకులు పాల్గొన్నారు.



## భూభారతి సదస్సులను విజయవంతం చేయాలి

**తాండూర్, మే 29 (ప్రభాత సమాచారం)** తాండూర్ మండలంలోని 24 రెవెన్యూ గ్రామాలలో జూన్ 3వ తేదీ నుంచి భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు మండల తహసిల్దార్ జ్యోత్స్న తెలిపారు. గ్రామాల్లోని రైతుల భూ సమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. భూ సమస్యల గురించి రెవెన్యూ సదస్సులో రైతులు తమ సమస్యలను అధికారులకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ సదస్సులలో రైతులు పాల్గొని విజయ వంతం చేయాలన్నారు.

# పూడికతీతకు రంగం సిద్ధం

- సాగునీటి ప్రాజెక్టులకు మంచి రోజులు
- రైతాంగంలో వ్యక్తమవుతున్న సంతోషం
- ఇప్పటికే కడెం ప్రాజెక్టు పూడిక తీతకు గ్రీన్ సిగ్నల్
- శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు సర్కారు మోక్షం
- టెండర్ ప్రక్రియ ఖరారు చేసిన రాష్ట్ర సర్కార్
- పనులు దక్కించుకున్న రాజస్థాన్ కంపెనీ ఈతర్
- 20 ఏండ్ల పాటు సిల్ట్ తొలగింపునకు అగ్రిమెంట్
- వంద ఎకరాల్లో ప్రాసెసింగ్ యూనిట్, స్టాక్ పాయింట్
- భూమిని సేకరించిన రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు
- ఇక రెండు పంటలకు పుష్కలంగా సాగునీరు





(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)
నిర్మల్ జిల్లాలోని కడెం ప్రాజెక్టులో పూడిక(సిల్ట్) తొలగిం పునకు ఎట్టకేలకు టెండర్ ఖరారైంది. రాజస్థాన్‌కు చెందిన ఈథర్ కంపెనీ 20 ఏండ్ల అగ్రిమెంట్‌తో పనులను దక్కిం చుకుంది. ప్రాజెక్టులో ఎప్పటికప్పుడు తీసిన పూడిక మట్టిని ప్రాసెసింగ్ చేయనుంది. ఇందుకు ప్రాజెక్టు సమీప ప్రాం తంలో యూనిట్‌ని కూడా ఏర్పాటు చేసుకోనుంది. ఇప్పటికే రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు కూడా ప్రభుత్వ స్థలాన్ని గుర్తించారు. ప్రాజెక్టులో రెండు నుంచి మూడు టీలోతు వరకు పూడిక పేరుకుపోయినట్లు ప్రభుత్వ లెక్కల ద్వారా తెలుస్తోంది. ప్రాజెక్టు గరిష్ట నీటిమట్టం 7.630 టీఎంసీలుగా నిర్ధారించినా.. ఏటేటా పెరిగిపోయే పూడికతో నీటిమట్టం దాదాపు సగానికి పైగా తగ్గిపోయింది. ప్రస్తుతం 4 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యానికి మాత్రమే పరిమి తమైంది. ప్రాజెక్ట్ ఎగువన దాదాపు15-18 కిలోమీటర్ల పొడవునా పూడిక ఉన్నట్లు సర్వే ద్వారా తెలుస్తుంది. ప్రతి ఏటా ప్రాజెక్టులోకి ఎగువ నుంచి పెద్ద ఎత్తున వరద ప్రవా హం వస్తుండగా.. భారీగా బురద, మట్టి వచ్చి చేరుతుం డగా పూడిక పెరుగుతుంది. కడెం ప్రాజెక్టులో పూడిక తొల గింపు సాధ్యం కాదని గతంలో ఇరిగేషన్ శాఖ అధికారులు స్పష్టంచేశారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రాజెక్ట్‌లో పూడిక సమస్యపై ప్రత్యేక దృష్టి పెట్టింది. నిపుణులతో చర్చించి పరిష్కార మార్గాన్ని కనుగొంది. ఇప్పటికే కరీంనగర్ జిల్లాలోని మిడ్ మానేరు, లోయర్ మానేరు డ్యామ్‌లతో పాటు నిర్మల్ జిల్లాలోని కడెం ప్రాజె క్ట్‌లో సిల్ట్ తొలగించేందుకు నిర్ణయించిన విషయం తెలిసిం ది. ఇందుకనుగుణంగా వెంటనే ప్రాజెక్టుల్లో పూడికతీత చ ర్యలకు శ్రీకారం చుట్టి టెండర్ ప్రక్రియను కూడా పూర్తి చేసింది. జనవరిలో కడెం ప్రాజెక్ట్ పూడికతీత పనులకు టెండర్ ప్రక్రియ పూర్తి కావాల్సి ఉండగా ఆలస్యమైంది. ఈతర్ కంపెనీ టెండర్ దక్కించుకోగా.. ప్రభుత్వానికి టన్ను పూడిక మట్టికి రూ. 407 చెల్లించాల్సి ఉంటుంది.

**ఎస్సారెస్పీకి మహర్దశ...**

శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో పేరుకున్న మట్టిని తొలగించే దుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలకు దిగడంతో రైతాంగానికి కొత్త ఆశలు రేకెత్తిస్తున్నది. ఉత్తర తెలంగాణ జిల్లాలకు సాగునీరు అందించే బహుళార్థ ప్రాజెక్టు శ్రీరాంసాగర్. ఈ ప్రాజెక్టు నీటిమట్టం 1091 అడుగులు కాగా, 90 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించారు. అయితే ప్రాజెక్టులో భారీ మొత్తం లో నిండిన సిల్ట్ కారణంగా గరిష్ఠంగా 60 నుంచి 65 టీఎంసీల నీటిని మాత్రమే నిల్వచేయగలుగుతున్నది. దీంతో రైతులకు తీవ్రనష్టం కలుగుతున్నది. అయితే వచ్చే రెండు నెలల్లో ప్రాజెక్టుల్లో మట్టి తొలగింపు చర్యలకు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తాజాగా ప్రకటించారు. రెండు నెల్లలో టెండ ర్లు కూడా పిలుస్తామని స్పష్టం చేశారు. దీంతో దశాబ్దాలు గా ప్రాజెక్టుకు శనిలా మారిన సిల్ట్ తొలగింపు ప్రక్రియకు శ్రీకారం చుట్టనున్నారు.

**మోడ్రన్ మెషీన్లతో సిల్ట్ తొలగింపు పనులు ...**

మోడ్రన్ టెక్నాలజీని వినియోగిస్తూ ప్రాజెక్ట్‌లో కంపెనీ పూడి క తీత పనులు చేయనుంది. నీటిమట్టం తగ్గుముఖం పట్టే నవంబర్, డిసెంబర్ నుంచి పనులు చేపట్టనుంది. ప్రస్తు తం ప్రాజెక్టులో నీరు ఉండగా మోడ్రన్ మెషీన్ల ద్వారా వ్యా క్యూమ్ సిస్టంతో పూడికను తీయనుంది. ఇలా దాదాపు7 నెలల పాటు పూడిక తొలగింపు పనులు కొనసాగించ నుంది. పూడికతీత పనులను స్పీడ్‌గా చేపట్టనుంది.

**ఆయకట్టు చివరి భూములకు సాగునీరు...**

పూడికతీత తర్వాత రెండు మూడేండ్లలో కడెం ప్రాజెక్టు నుంచి చివరి ఆయకట్టు భూములకు సాగునీరు అందించే అవకాశం ఉంటుందని ఇరిగేషన్ అధికారులు పేర్కొం టున్నారు. ప్రాజెక్టు కింద 68 వేల ఎకరాలకు సాగునీరు అందించడమే లక్ష్యంగా పెట్టుకోగా రిజర్వాయర్‌లో పూడికతో నీటిమట్టం తగ్గిపోవడం, కాల్వలకు మరమ్మ తులు చేయకపోవడం వంటి కారణాలతో సగం భూము లకు కూడా సాగునీరందడం లేదనే విమర్శలు రైతుల నుంచి వస్తుంటాయి. ప్రతి ఏటా వానాకాలంలో ప్రాజెక్టులో కి పుష్కలంగా వరద నీరు చేరుతుంది. అయినా రబీ పంట లకు మాత్రం పూర్తిస్థాయిలో సాగునీరు అందని పరిస్థితి తలెత్తుతుంది. త్వరలో పూడికతీత పనులు షురూ కానుండ గా ప్రాజెక్టు చివరి ఆయకట్టు రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

**పూడికను ఇసుక, మట్టిగా వేరు చేసేందుకు..**

ఈతర్ కంపెనీ సిల్ట్ ప్రాసెసింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేయనుండగా ఇప్పటికే అధికారులు 100 ఎకరాల స్థలాన్ని నిర్మల్ మండలం ఎరవచింతల, రేవోజిపేట, సోమవార పేటలో సేకరించారు. ఇందులో 20 ఎకరాల్లో ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు, మిగిలిన 80 ఎకరాలను స్టాక్ పాయింట్ కు కేటాయించేందుకు నిర్ణయించారు. ప్రాజెక్టులోంచి తీసిన పూడికను ప్రాసెసింగ్ యూనిట్‌కు తరలించి ఇసుకగా, మట్టిగా వేరు చేస్తారు. అనంతరం వాటిని వేర్వేరుగా స్టాక్ పాయింట్‌కు తరలిస్తారు. ఇసుకను సదరు కంపెనీ అమ్ముకునేందుకు కూడా ప్రభుత్వం లైసెన్స్ జారీ చేయనుంది. మట్టిని రైతులకు పంట పొలాల కోసం ఇవ్వనుంది. అంతేకాకుండా ఇటుకల తయారీతో పాటు మట్టితో ఉత్పత్తయ్యే సామగ్రికి విక్రయించనుంది.



## లైసెన్స్‌డ్ సర్వేయర్లకు సర్టిఫికెట్లు

ఆదిలాబాద్, మే 29 (ప్రభాత సమాచారం)
లైసెన్స్‌డ్ సర్వేయర్లకు మెడికల్ సర్టిఫికెట్లను గురు వారం శిక్షణ కేంద్రంలోనే అందజేశారు. కలెక్టర్ రాజర్షి షా ఆదేశాల మేరకు సివిల్ సర్జన్, జిల్లా క్షయ నియంత్రణాధికారి సుమలత అభ్యర్థులకు పరీక్షలు నిర్వహించారు. వారికి అవసరమైన సర్టిఫికెట్లు అం దించారు. అనంతరం టీబీ రహిత సమాజ నిర్మాణా నికి తోడ్పడాల్సిన ఆవశ్యకతపై ఈ సందర్భంగా వారి కి అవగాహన కల్పించారు. ఆమె వెంట క్షయనియం త్రణ విభాగం సిబ్బంది ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

లక్సెట్టిపేట, మే 29 (ప్రభాత సమాచారం)
గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. మండలం లోని కన్నెపల్లి గ్రామానికి చెందిన బోరె మహేశ్ (40) గురువారం రాత్రి ద్విచక్ర వాహనంపై కన్నెపల్లి నుంచి లక్సెట్టిపేటకు వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఎస్సై తహసీనొద్దీన్ ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని లక్సెట్టిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



## ధాన్యం కొనుగోళ్లు త్వరగా పూర్తి చేయాలి

లక్ష్మణచాంద, మే 29 (ప్రభాత సమాచారం)
మండలంలో వరి కొనుగోళ్లు త్వరగా పూర్తి చేయాలని అద నపు కలెక్టర్ కిశోర్ కుమార్ కేంద్రాల నిర్వాహకులను ఆదే శించారు. మండలంలోని తిర్పెల్లి, లక్ష్మణచాంద గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాలను గురువారం సందర్శించారు. భారీ వర్షాలు కురుస్తున్నందున కల్లాల్లో ధాన్యం తడిసిపోతుందని తెలిపారు. రైతులకు నష్టం జరుగకుండా కొనుగోళ్లు పూర్త య్యేలా చూడాలని సూచించారు. గన్నీ సంచులు త్వరగా ఇచ్చి తూకం వేసిన ధాన్యం వెంట వెంటనే మిల్లులకు తరలించాలని పేర్కొన్నారు. కూలీల సంఖ్య పెంచాలని, లారీల సమస్య ఉంటే తన దృష్టికి తేవాలని నిర్వాహకులకు సూచించారు. ఆయన వెంట తహసీల్దార్ సరిత, ఆర్ఐఎస్ఐ నరేందర్‌రెడ్డి, సిబ్బంది దినకర్ తదితరులు ఉన్నారు.



### అమ్మ ఆదర్శ పాఠశాల
## పనులు పూర్తి చేయాలి



ఆసిఫాబాద్, మే 29 (ప్రభాత సమాచారం)
అమ్మ ఆదర్శ పాఠశాలలో అభివృద్ధి పనులను పాఠశాలల ప్రా రంభానికి ముందే పనులు పూర్తి చేయాలని కెవిపి ఎస్సీ జిల్లా కార్యదర్శి దినకర్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు టీకానంద్ డిమాండ్ చేశారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయ ఏవో కిర ణ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సం దర్భంగా వారు మా ట్లాడుతూ.. పాఠశాలల ప్రారంభానికి కేవలం 15 రోజులు మాత్రమే ఉందని మౌలిక సదుపాయాల కల్పన పనులను వేగ వంతం చేయాలన్నారు. ముందస్తుగానే వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పాఠశాలలపై దృష్టి సారించాలన్నారు.

### గుర్తు తెలియని వాహనం
## ఢీకొని యువకుడు మృతి

ముధోల్, మే 29 (ప్రభాత సమాచారం)
గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. సీఐ మైలు తెలిపిన వివరాల మేరకు మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెం దిన సయ్యద్ బషీర్ (20) బుధవారం రాత్రి చాకెపల్లి వెళ్లేం దుకు గ్రామ సమీపంలోని జాతీయ రహదారిపై నిలబడి ఉన్నా డు. ఈక్రమంలో భైంసా నుంచి నిర్మల్ వెళ్తున్న గుర్తు తెలి యని వాహనం ఢీ కొట్టి వెళ్లిపోయింది. తీవ్రగాయాలు కావ డంతో గమనించిన స్థానికులు భైంసా ఏరియా ఆసుపత్రికి తర లించారు. చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. కు టుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసు కుని దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు వెల్లడించారు.





## సాంకేతికతను బోధించాలి

ఆదిలాబాద్, మే 29 (ప్రభాత సమాచారం)
సాంకేతికతను జోడించి బోధించాలని ఉపాధ్యాయ శిక్ష ణ రాష్ట్ర రిసోర్స్ పర్సన్ ఓదెలు కుమార్ సూచించారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల పాఠ శాలలో భౌతిక, రసాయనశాస్త్ర ఉపాధ్యాయుల శిక్షణ శిబిరాన్ని సందర్శించారు. శిక్షణలో నేర్చుకున్న అంశాల ను తరగతి గదిలో అమలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో కోర్సు డైరెక్టర్ అశోక్ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి రఘురమణ, రిసోర్స్‌పర్సన్లు విజయ్ కుమార్, చంద్రశేఖర్, విద్యాసాగర్, నవనీత్ కుమార్ ఉన్నారు.

## భూమి కాజేసిన ఒకరిపై కేసు

తలమడుగు, మే 29 (ప్రభాత సమాచారం)
నకిలీ పత్రాలు సృష్టించి 25 ఎకరాల భూమిని కాజేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఆదిలాబాద్ రూరల్ సీఐ ఫణీందర్ తెలిపారు. గురు వారం పోలీస్ స్టేషన్‌లో వివరాలు వెల్లడించారు. తల మడుగు మండలంలోని కజ్జర్ల శివారు 246 సర్వేనంబ ర్‌లో ఉన్న 25 ఎకరాల భూమిని 50 ఏళ్ల క్రితం దేవాపూర్ గ్రామానికి చెందిన అమీరొద్దీన్‌కు ప్రభుత్వం అప్పగించింది. ఆ భూమిని తలమడుగు మండల కేంద్రానికి చెందిన కళ్లెం కరుణాకర్ రెడ్డి నకిలీ పత్రాలు సృష్టించి అమీరొద్దీన్ వారసుడిగా లతీఫొద్దీన్ పేరు మీద పట్టా చేయించాడు. ఆతర్వాత కరుణాకర్ రెడ్డి పేరుతో రిజిస్ట్రేషన్ చేసుకున్నాడు. బాధితుల ఫిర్యాదు మేరకు కళ్లెం కరుణాకర్ రెడ్డిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు రూరల్ సీఐ తెలిపారు.

# గిరిజనుల అభివృద్ధికి అడ్డుపడుతున్న అటవీ అధికారులు

**సానుకూలంగా స్పందించిన సీఎం, మంత్రులు - హక్కులను సాధించుకునే వరకు ఉద్యమిస్తాం**

**కలెక్టర్ ఎదుట రిలే దీక్షల్లో గిరిజన భూరక్షణ పోరాట సమితి నాయకులు**



**ఆసిఫాబాద్, మే 29 (ప్రభాత సమాచారం)**
గిరిజన హక్కుల చట్టాలను అధికారులు కాల రాస్తున్నారని. అటవీ అనుమతులు పేరిట గిరిజన అభివృద్ధి పనులకు అటవీ అధికారులు అడ్డుపడుతున్నారని గిరిజన భూరక్షణ పోరాట కమిటీ నాయకులు ఆరోపిం చారు. ఆదివాసీ హక్కుల సాధన కోసం గురువారం జిల్లా కలెక్టరేట్ ఎదుట భూరక్షణ పోరాట కమిటీ. రాజ్ గోండ్ సేవా సమితి. గోండ్వాన పంచాయతీ రాయి సెంటర్ ఆధ్వర్యంలో రిలే దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడారు.. తరతరాల నుంచి సాగు చేస్తున్నా భూములను అటవీ అధికారులు తమను వేధింపులకు గురి ఆ భూములను లాక్కోవడంతో అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేయిస్తున్నారని వాపోయారు. ఈ విషయమై జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టి తీసుకెళ్తే సానుకూలంగా స్పందించారు కానీ.. ఇక్కడి పనిచేసే డీఎఫ్ వో వ్యవహార శైలితో పాటు ఇతర జిల్లా అధికారుల పనితీరు బాగులేదని. సీఎంకి సరైన నివేదిక ఇవ్వడం లేదని ఆరోపించారు. దీని కారణంగా రోడ్డు సౌకర్యం కావాలన్న అటవీ అనుమతులు తప్పనిసరి అయిందని చెప్పారు. దీంతో తమ గ్రామాలకు మౌలిక సదుపాయాలు కరువైయ్యాయని. గిరిజన చట్టాలను సక్రమంగా అమలు చేయడం లేదని చెప్పుకొచ్చారు. స్థానిక ఎమ్మెల్యేలు ఉన్న ఎవరు పట్టించుకో వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోడు పేరిట ప్రతీ యేటా పంటలు సాగు చేసే సమయానికి అటవీ శాఖ అధికారులు వేదిస్తున్నారన్నారు. తమ హక్కులను సాధించుకోనే వరకు కొమురం భీం స్ఫూర్తితో రిలే దీక్షలు కొనసాగిస్తామని వారు పేర్కొన్నారు.





## శిక్షణ తరగతులను పరిశీలించిన రాష్ట్ర పరిశీలకులు

**నిర్మల్, మే 29 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా కేంద్రంలో జరుగుతున్న ఐదు రోజుల వృత్యంతర శిక్షణలో భాగంగా గురువారం ఎస్సీఈఆర్టీ రాష్ట్ర పరిశీలకులు ఓం ప్రకాశ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నైపుణ్యాభివృద్ధిని సాధించి ఉత్తమ బోధనతో ఉపాధ్యాయులు మారుతున్న బోధనా పద్ధతులను ఆకలింపు చేసుకుని సాంకేతిక విద్యతో ముందుకు సాగాలన్నారు. తెలుగు పద్యం విద్యార్థుల ఏకాగ్రతకు సృజనాత్మకతకు దోహదపడుతుందని అవధాన విద్య తెలుగు భాషకే వన్నె తెచ్చిందన్నారు. 1000 సంవత్సరాలు అనేక ప్రక్రియలు పద్యం నిలిచిందని చెప్పారు పద్యంలో కావ్యాలు, శతకాలు, కండకావ్యాలు, రామాయణ భారత భాగవతాలు వచ్చాయని గుర్తు చేశారు. నాటి ప్రాచీకవులు పద్యమే ప్రాణంగా భావించారన్నారు. బాషోపాధ్యాయులు పద్యాలు తాము నేర్చుకుంటూ విద్యార్థులకు నేర్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం ఓ నర్సయ్య కోర్సు డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి డీఆర్పీలు చిన్నన్న, సాయన్న, గంగాధర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పోషకుల సమావేశం నిర్వహించాలి



**నిర్మల్, మే 29 (ప్రభాత సమాచారం)**
జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో 30న పోషకుల సమావేశాన్ని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఏర్పాటు చేయాలని జిల్లా ఇంచార్జీ విద్యాశాఖ అధికారి పరమేశ్వర్ తెలిపారు. ఈ సమావేశానికి పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులందరిని ఆహ్వానించాలని సూచించారు. వారితో పాటు గ్రామపంచాయతీ, మున్సిపల్ వార్డులలోని యువతీ యువకులను, స్థానిక ప్రజాప్రతినిధులను, నాయకులను ఈ సమావేశానికి ఆహ్వానించాలని కోరారు. ఈ సమావేశంలో బడి బాట కార్యక్రమం, పాఠశాలలో విద్యార్థుల నమోదు పెంపుదల తదితర అంశాలపై చర్చించి తీసుకోవాల్సిన చర్యల కొరకు కార్యచరణ కార్యక్రమాన్ని రూపొందించుకోవాలని సూచించారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల నమోదు పెంచుదాం

**మంచిర్యాల, మే 29 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల నమోదు పెంచుదామని, సర్కారు బడిని బలోపేతం చేద్దామని మంచిర్యాల జిల్లా విద్యా శాఖ అధికారి యాదయ్య పేర్కొన్నారు. గురువారం టీఎస్‌యుటిఎఫ్ ఆధ్వర్యంలో బడిబాట ప్రచార జాతను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జండా ఊపి ప్రారంభించిన అనం తరం ఆయన మాట్లాడుతూ ఒక ఉపా-ధ్యాయ సంఘంగా టీఎస్ యుటిఎఫ్ ఉపాధ్యాయ ప్రయోజనాలు మాత్రమే కాకుండా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసుకోవడం కోసం ఒక ప్రచార యాత్రకు నిర్వహి స్తుండటం అభినందనీయమన్నారు. ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసుకోవడం కోసం ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, యువత, ప్రభుత్వం అంతా కలసి ప్రచారం చేయవలసిన అవసరం ఉన్నదన్నారు. మంచి సమాజ నిర్మాణం కోసం ప్రభుత్వ పాఠశాలలో మాత్రమే విలువలతో కూడిన విద్య అందుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం బోధిస్తున్నారని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం కోసం పాఠశాలకు కావలసిన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామన్నారు. తల్లిదండ్రులు గమనించి ప్రభుత్వ పాఠశాలలకు మీ పిల్లలను పంపించాలని కోరారు. టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శాంతకుమారి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పడిపోతుందని, ప్రభుత్వం ప్రైవేట్ పాఠశాలలకు పెద్ద మొత్తంలో అనుమతులు ఇవ్వడం, మరో వైపు ప్రభుత్వ పాఠశాలలకు సౌకర్యాలు కల్పించకుండా నిర్లక్ష్యం చేయడమేనన్నారు. ఈ సంవత్సరం తెలంగాణ ప్రభుత్వం బడిబాటను ముందుగానే ఏర్పాటు చేసి పాఠశాలల్లో సౌకర్యాలను కూడా అందించే ప్రయత్నం చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చక్రపాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజావేణు, జిల్లా సెక్టోరల్ అధికా రులు చౌదరి, సత్యనారాయణ మూర్తి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.







## ఆడ పిల్లల్లో ఆత్మస్థైర్యం నింపాలి

**నిర్మల్, మే 29 (ప్రభాత సమాచారం)**
ఆడపిల్లల్లో ఆత్మస్థైర్యాన్ని నింపాలని కేజీబీవీ జిల్లా కో-ఆర్డినేటర్ సులోమీకరణ కోర్సు డైరెక్టర్ రమాదేవి సూచించారు. గురువారం నిర్మల్ పట్టణంలోని సోఫీనగర్ గురుకుల పాఠశాలలో నిర్వహించిన ఉపాధ్యా యుల శిక్షణా కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. బోధనలు నైపుణ్యత శిక్షణ తరగతులు ఆడపిల్లలు మహిళల ఆత్మస్థైర్యంపై మాట్లాడారు. కేజీబీవీ వసతి గృహాల్లో, గురుకులాల్లో చదువుకుంటున్న బాలికలకు లైంగిక వేధింపుల పైన, మానవ అక్రమ రవాణాపై అవగాహన కల్పించడం కోసం 42 మంది మహిళా ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. రెండు రోజుల శిక్షణ కార్యక్రమం ముగింపు అనంతరం విద్యార్థుల్లో చైతన్యాన్ని నింపి తద్వారా సమాజంలో మార్పు తీసుకు రావడానికి ప్రయ త్నం చేయాలని వక్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బెదిరింపులకు గురి చేస్తే సహించేది లేదు

**ఆసిఫాబాద్, మే 29 (ప్రభాత సమాచారం)**
ఆసిఫాబాద్ మండలంలోని ఇప్పల్ ననేగాం గ్రామ ప్రజలను బెదిరింపులకు గురిచేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని బీజేపీ నేత అరిగెల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఇటీవల కొంతమంది ఆ గ్రామ ప్రజలను ఊరు కాళీ చేసి వెళ్లిపోవాలని బెదిరింపులకు దిగడంతో గురువారం అరిగెల నాయకులతో కలిసి గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ వందల ఏండ్ల నుంచి ఇక్కడ నివసిస్తున్న ప్రజలను కొంతమంది పట్టాదారులు వచ్చి గ్రామాన్ని ఖాళీ చేయాలని దౌర్జ న్యం చేస్తున్నారని ప్రజల పక్షాన పోరాటం చేస్తామన్నారు. ఎవరు వచ్చి భయభ్రాంతులకు గురిచేసిన భయపడవద్దని గ్రామ ప్రజలకు ధైర్యం చెప్పారు. గ్రామాన్ని ఖాళీ చేసే ప్రసక్తే లేదని తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పెంటయ్య, సింగిల్ విండో వైస్ చైర్మన్ ప్రహ్లాద్, నాయకులు సంతోష్, శ్రీకాంత్ ఉన్నారు.



# సాగులో రైతులు ఆధునిక పద్ధతులు పాటించాలి

**రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు**

**బెల్లంపల్లి, మే 29 (ప్రభాత సమాచారం)**
ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, బెల్లంపల్లి కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో రైతులకు పంట సాగుపై అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని పులిమడుగు గ్రామంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బెల్లంపల్లి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ స్రవంతి నాగరాజు డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు (ఏడిఏ) బి.ప్రసాద్‌లు మాట్లాడుతూ... రైతుల అభ్యున్నతికి, వ్యవసాయంలో వస్తున్న ఆధునిక సాంకేతికతను రైతులకు చేరవేసే ఉద్దేశ్యంతోనే ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రైతులకు తక్కువ యూరియా వాడటం, సాగు ఖర్చును తగ్గించడం, అవసరం మేరకు రసాయనాలను వినియోగించడం, నేల తల్లి ఆరోగ్యాన్ని కాపాడటం, రశీదులను భద్రపరచడం, కష్టకాలంలో నష్టపరిహారాన్ని పొందటం, సాగు నీటిని ఆదా చేయడం, భావితరాలకు అందించడం, పంట మార్పిడి పాటించడం, సుస్థిర ఆదాయాన్ని పొందటం, చెట్లను పెంచడం, పర్యావరణాన్ని కాపాడటం వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం గ్రామాల్లో సాగు చేస్తున్న ప్రధాన పంటలను ఆశించే చీడపీడలు, వాటి యాజమాన్యంపై అవగాహన కల్పించారు. జిల్లా ఉద్యాన శాఖ అధికారిని అనిత మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలను రైతులు అందిపుచ్చుకోవాలన్నారు. కార్యక్రమంలో మ్యాట్రిక్స్ కంపెనీ సిఈఓ ఉదయ్ కుమార్, మండల వ్యవసాయ విస్తరణ అధికారులు తిరుపతి, కనకరాజు రైతులు పాల్గొన్నారు.



# వైభవంగా అంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టాపన

### ప్రతీ ఒక్కరు దైవ చింతన అలవర్చుకోవాలి - బాలు మహరాజ్

**ఇంద్రవెల్లి, మే 29 (ప్రభాత సమాచారం)** మండలంలోని దస్నాపూర్ గ్రామంలో నూతన ఆంజనేయస్వామి ఆలయ ప్రారంభోత్సవం, ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమ అంగరంగ వైభవంగా జరిగింది. రెండు రోజుల పాటు నిర్వహించిన కార్యక్రమంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, కలశంతో శోభాయాత్ర నిర్వహించి ఆంజనేయస్వామి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా బాలు మహారాజ్ భక్తులకు ఉద్దేశించి మాట్లాడారు. ప్రస్తుత కంప్యూటర్ యుగంలో ప్రతీ ఒక్కరు ఏదో ఒక రకంగా ఒత్తిడికి గురవుతున్నారని, దైవ చింతన అలవర్చుకోవాలని సూచించారు. దైవ చింతన వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. గ్రామంలోని పెద్దల సహకారంతో విరాళాలు సేకరించి ఆలయాన్ని నిర్మించనట్లు గ్రామస్తులు తెలిపారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో గ్రామ పటేల్ పోటులే పుండలిక్, జవాదే కేశవ్, కరాడే మారుతి, పోటే సాయినాథ్, నాందేవ్, సంతోష్, ప్రకాష్, గజానంద్, పాల్గొన్నారు.





### ఆదిలాబాద్ ఆర్టీసీ

## డిప్యూటీ ఆర్ఎం (ఎం)గా రామయ్య

**ఆదిలాబాద్, మే 29 (ప్రభాత సమాచారం)** ఆదిలాబాద్ ఆర్టీసీ డిప్యూటీ ఆర్ఎం (ఎం)గా రామయ్య నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం డిప్యూటీ ఆర్ఎం కార్యాలయంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు హైదరాబాద్ ఉప్పల్ వర్క్ షాప్ హైడ్ అసిస్టెంట్ వర్క్ మేనేజర్గా పనిచేశారు. పదోన్నతిపై ఆదిలాబాద్ డిప్యూటీ ఆర్ఎంగా వచ్చారు. ఈ సందర్భంగా ఆయనకు కార్యాలయ సిబ్బంది పుష్ప గుచ్ఛం అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు.

## ఈ నెల 30న ఇంటర్వ్యూ

**మంచిర్యాల, మే 29 (ప్రభాత సమాచారం)** జాతీయ ఆరోగ్య మిషన్ క్రింద ఎన్.హెచ్.ఎం. విభాగంలో ఖాళీగా ఉన్న 2 నర్సింగ్ ఆఫీసర్, 1 డి.డి.ఎం. పోస్టులను భర్తీ చేసేందుకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూ నిర్వహించడం జరుగుతుందని జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన అభ్యర్థులు (1:3) ఈ నెల 30వ తేదీన ఉదయం 11 గం?లకు జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఒరిజినల్ సర్టిఫికెట్లతో సకాలంలో ఇంటర్వ్యూకు హాజరు కావాలని తెలిపారు. వివరాలకు జిల్లా అధికారిక వెబ్సైట్ https:// mancherial. telangana.gov.inలో సంప్రదించాలన్నారు.

### గురుకుల సెక్రటరీపై

## చర్యలు తీసుకోవాలి

**బెల్లంపల్లి, మే 29 (ప్రభాత సమాచారం)** విద్యార్థులు టాయిలెట్లు కడిగితే తప్పేంటి అన్న సాంఘిక సంక్షేమ గురుకుల సెక్రటరీ అలుగు వర్షిణి వ్యాఖ్యలపై దళిత సంఘాలు భగ్గుమన్నాయి. విద్యార్థుల పట్ల అనుచితంగా మాట్లాడిన గురుకుల కార్యదర్శి వర్షిణిని విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ గురువారం ఎంహెచ్పీఎస్ ఆధ్వర్యంలో బెల్లంపల్లిలో ఆందోళనకు దిగారు. టాయిలెట్లు కడిగితే తప్పేంటి అన్న ఎస్సీ గురుకుల సెక్రటరీ వర్షిణిని విధుల నుండి తొలగించాలని ఎంహెచ్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక రాజనర్సు డిమాండ్ చేశారు. ఎస్సీ గురుకుల పాఠశాలలు ఉన్నాయి కాబట్టే ఆమె గురుకుల పాఠశాలలకు సెక్రటరీగా ఉన్నారనే విషయాన్ని మర్చిపోవద్దన్నారు. ప్రభుత్వం వేలాది రూపాయల జీతాలు ఇస్తూ వారిని నియమిస్తే ఇలా గురుకుల విద్యార్థుల పట్ల అవమానకరంగా మాట్లాడడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రమేష్, నారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్, జిల్లా కార్యదర్శి ప్రసాద్, శేఖర్, నియోజకవర్గ ఇంచార్జి శివాజీ, పట్టణ అధ్యక్షుడు సంపత్, పట్టణ కార్యదర్శి మల్లేష్, కోశాధికారి వెంకటేశ్ పాల్గొన్నారు.



# వనమహోత్సవాన్ని విజయవంతం చేయాలి



**ఆదిలాబాద్, మే 29 (ప్రభాత సమాచారం)** జూన్ మొదటి వారంలో జిల్లాలో నిర్వహించనున్న వనమహోత్సవాన్ని విజయవంతం చే యాలని, ఇందుకు తగిన ఏర్పాట్లు చేయాలని డీఆర్డీవో రాథోడ్ రవీందర్ సూచించారు. గురువారం జిల్లా కేంద్రంలోని టీటీడీసీలో ఉపాధిహామీ ఏపీవోలు, ఈసీలు, టెక్నికల్ అసిస్టెంట్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మండలాల వారీగా నాటాల్సిన మొక్కల లక్ష్యాన్ని ప్రకటించి చేపట్టాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ఆయన మాట్లాడుతూ.. మొక్కలు నాటే స్థలాలను గుర్తించాలని, గుంతలు తవ్వి సిద్ధంగా ఉంచాలని తెలిపారు. ఉసిరి, ఈత, తాటి, ఇప్ప, వెదురు మొక్కలను నర్సరీల్లో సిద్ధంగా ఉంచాలని సూచించారు. నీటి సంరక్షణకు అవసరమైన వ్యక్తిగత, సామాజిక ఇంకుడుగుంతల నిర్మాణాలకు స్థలాలు ఎంపిక చేయాలని తెలిపారు. మంజూరు చేయడంతోపాటు వాటిని గ్రౌండింగ్ చేసేలా చూడాలని పేర్కొన్నారు. ఉపాధిహామీ కూలీల కు రోజుకు రూ.270 కూలీ అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాకు జాతీయ అవార్డు తీసుకువచ్చేలా 'జల సంచాయ్ జన భగీరథి' కార్యక్రమ ఫొటోలను వేగంగా అప్లోడ్ చేయాలని ఆదేశించారు. సమావేశంలో ఏపీడీ కుటుంబరావు, కృష్ణారావు, ఏవో గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలి : ఏఎస్పీ

**ముథోల్, మే 29 (ప్రభాత సమాచారం)** ప్రజలు పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఏఎస్పీ అవినాష్కుమార్ అన్నారు. పట్టణంలోని మున్సిపల్ సమావేశ మందిరంలో హిందూ, ముస్లిం మతపెద్దలతో పీస్ కమిటీ సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బక్రీద్ పండు గ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారాలు నమ్మవద్దని, ఏదైనా సమస్య తలెత్తితే పోలీసులకు సమాచారమివ్వాలని సూచించారు. ఆర్డీవో కోమల్రెడ్డి మాట్లాడుతూ.. పండుగలు శాంతియుతంగా జరుపుకోవాలన్నారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ బి.రాజేష్ కుమార, తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, సీఐ గోపీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికులకు మెరుగైన వైద్యం




**శ్రీరాంపూర్, మే 29 (ప్రభాత సమాచారం)** కార్మికులకు మెరుగైన వైద్యం అందించేందుకు కంపెనీ హైదరాబాద్లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ఏర్పాటు చేయబోతుందని గుర్తింపు సంఘం ఏఐటీయూసీ నాయకులు తెలిపారు. గురువారం ఆ యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి షేక్ బాజీసైదా శ్రీరాంపూర్లోని ఎస్ఆర్పీ-1 గనిపై నిర్వహించిన గేట్ మీటింగ్లో మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు యజమాన్యంతో చర్చించామన్నారు. త్వరలోనే ఆస్పత్రి పనులు ప్రారంభమవుతాయన్నారు. భూపాలపల్లి, కొత్తగూడెం, రామగుండం సెక్టార్3లలో కార్మికుల పిల్లల కోసం సింగరేణి పాఠశాలలో సీబీఎస్ సిలబస్ను ప్రవేశపెట్టబోతున్నారన్నారు. 30 మంది కార్మికులు ఏఐటీయూసీలో చేరగా వారికి కండువా కప్పి యూనియన్లోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ సహాయ కార్యదర్శి కొమురయ్య, సంయుక్త కార్యదర్శి రాచర్ల చంద్రమోహన్, జీఎం కమిటీ చర్చల ప్రతినిధులు ప్రసాన్రెడ్డి, బద్రి బుచ్చయ్య, గొల్లపల్లి రాంచందర్, యూనియన్ రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్, రాజయ్య పాల్గొన్నారు.



### పంట మార్పిడి విధానం

## అవలంబించాలి

**లోకేశ్వరం, మే 29 (ప్రభాత సమాచారం)** రైతులు పంట మార్పిడి పద్ధతి అవలంబించాలని ముథోల్ ఏరువాక కేంద్ర శాస్త్రవేత్త డాక్టర్ నర్సయ్య అన్నారు. మండలంలోని రాజూర గ్రామ రైతు వేదికలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం గురువా రం నిర్వహించారు. వానాకాలంలో సాగుచేసే పంటలపై రైతుల ప్రశ్నలకు నర్సయ్య సమాధానం ఇచ్చారు. జీవన ఎరువుల వాడకం, రసాయనిక పురుగు మందుల వాడకం, తక్కువ యూరియా వడటం ద్వారా ఆదాయాన్ని ఎలా పొందాలో వివరించారు. శాస్త్రవేత్త డాక్టర్ కార్తీక్ మాట్లాడుతూ చెట్లు పెంచడం వలన పర్యావరణానికి కలిగే మేలును తెలియజేశారు. వివిధ పంటలకు అవసరం మేరకు రసాయనాల వినియోగిస్తే పంట దిగుబడి శాతం పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో లోకేశ్వరం ఇంచార్జీ పశువైద్యాధికారి రవీందర్, ఏవో గిరిరాజ్, ఏఈవోలు మౌనిక, రుచిత, ఎఫ్పీవో నవీన్ పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనాలు విక్రయించాలి

**నేరడిగొండ, మే 29 (ప్రభాత సమాచారం)** రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు విక్రయించాలని డీఏవో శ్రీధరస్వామి సూచించారు. మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ దుకాణాలను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రిజిస్టర్లు, నిల్వలు, ధరల పట్టిక, లైసెన్స్, స్టాక్ రిజిస్టర్ పరిశీలించారు. విత్తనాలు కొన్న రైతులకు తప్పనిసరిగా రశీదు ఇవ్వాలని, నిబంధనలు అతిక్రమిస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏవో కృష్ణవేణి తదితరులున్నారు.

**గ్రోమోర్ సేవా కేంద్రం ప్రారంభం...**
మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన గ్రోమోర్ సేవా కేంద్రాన్ని డీఏవో శ్రీధర్ స్వామి ప్రారంభించారు. ఏవో కృష్ణవేణి, గ్రోమోర్ ఏరియా మేనేజర్ స్వామి, ఏరియా కంట్రోలర్ నరేంద్ర, న్యూ స్టోర్ ఆపరేషన్స్ ఇన్చార్జ్ గోపి, సెంటర్ మేనేజర్ అనిల్కుమార్, రైతులు పాల్గొన్నారు.





## బ్యాక్ అందాలతో చెమటలు పట్టిస్తున్న 'కాంచన' బ్యూటీ!

నటి లక్ష్మీ రాయ్ నెట్టింట మరో గ్లామరస్ ఫొటో షూట్ తో నెటిజన్ల చూపు తిప్పేసింది. బీచ్ అందాలు ఆరబోస్తూ ఫొటోలకు ఫోజులిచ్చింది. బ్యాక్ అందాలు చూపిస్తూ కుర్రాళ్ళ హార్ట్ బీట్ పెంచేసింది ఈ బ్యూటీ. హాట్ బ్యూటీ లక్ష్మీ రాయ్ గ్లామర్ లుక్‌తో పాటు, ఫ్యాషన్ స్టేట్‌మెంట్‌లతో ఆమె యూత్‌లో మంచి ఫాలోయింగ్ సొంతం చేసుకుంది. సినిమాలతో పాటు సోషల్ మీడియాలోనూ ఫుల్ యాక్టివ్ గా కనిపించే ఈ ముద్దుగుమ్మ మరో గ్లామరస్ ఫొటో షూట్ తో రెచ్చిపోయింది. బీచ్ లో బ్యాక్ అందాలు చూపిస్తూ కుర్రాళ్ళ హార్ట్ బీట్ పెంచేసింది ఈ బ్యూటీ. మోడలింగ్ నుంచి సినిమాలు.. ఆ తర్వాత ఐటెం నంబర్స్, వెబ్ సిరీస్ ఇలా ప్రతీ దాంట్లో తనదైన ముద్ర వేస్తూ కెరీర్ ని బిల్డ్ చేసుకుంది. 'జూలీ 2' లాంటి సినిమాల్లో బోల్డ్ క్యారెక్టర్ తో విమర్శకుల ప్రశంసలు అందుకుంది ఈ బ్యూటీ.లక్ష్మీ బలుపు, సర్దార్ గబ్బర్ సింగ్, లెజెండ్ వంటి చిత్రాల్లో స్టార్ హీరోల సరసన ఐటమ్ నెంబర్స్‌లో మెరిసింది. స్పెషల్ సాంగ్ లతో పాటు తెలుగులో కాంచన, అదిరింది, సర్దార్ గబ్బర్ సింగ్, జూలీ 2, నేను మీకు బాగా కావాల్సినవాడిని వంటి సినిమాలతో అలరించింది. స్పెషల్ సాంగ్ లతో పాటు తెలుగులో కాంచన, అదిరింది, సర్దార్ గబ్బర్ సింగ్, జూలీ 2, నేను మీకు బాగా కావాల్సినవాడిని వంటి సినిమాలతో అలరించింది.



## కలర్‌ఫుల్ శారీలో బిగ్ బాస్ బ్యూటీ..

బిగ్ బాస్ బ్యూటీ ప్రియాంక జైన్ హాట్ అందాలతో సోషల్ మీడియాను హల్‌చల్ చేస్తుంటుంది. తాజాగా ఓ పూల మార్కెట్‌లో పింక్ అండ్ రెండ్ శారీలో ఉన్న ఫొటోలను షేర్ చేసింది. రంగు రంగుల పూల మధ్య శారీలో అందాలను చూపిస్తున్న ఈ ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. బిగ్ బాస్ బ్యూటీ ప్రియాంక జైన్ హాట్ అందాలతో సోషల్ మీడియాను హల్‌చల్ చేస్తుంటుంది. తాజాగా ఓ పూల మార్కెట్‌లో పింక్ అండ్ రెండ్ శారీలో ఉన్న ఫొటోలను షేర్ చేసింది. రంగు రంగుల పూల మధ్య చూడటానికి ఎంతో అందంగా ఉంది. దీనికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.



## ఓ సీత ఇంతలకు దిగజారుతావా..

ప్రముఖ బాలీవుడ్ నటి కృతి సనన్ మ్యాజిక్ మూమెంట్స్ బ్రాండ్ అంబాసిడర్‌గా నియమితులయ్యారు. ఈ ప్రకటనతో ఆమె అభిమానులు, ఫ్యాషన్ లవర్స్ అందరూ చాలా సంతోషంగా ఉన్నారు. ఆమె గ్లామర్, స్టైల్, యూత్‌ఫుల్ ఎనర్జీ – ఇవన్నీ మ్యాజిక్ మోమెంట్స్ బ్రాండ్ ఇమేజ్‌కు పర్ఫెక్ట్‌గా సరిపోతాయని అనుకుంటున్నారు. మ్యాజిక్ మోమెంట్స్ అనేది ఒక ప్రముఖ ఆల్కహోలిక్ బ్రాండ్, ముఖ్యంగా యువతలో దీనికి మంచి ఫాలోయింగ్ ఉంది. మోడ్రన్ లైఫ్‌స్టైల్‌ను ప్రతిబింబించేలా దీని మార్కెటింగ్ ఉంటుంది. ఈ బ్రాండ్ ఇప్పటికే స్టైలిష్, ట్రెండీ ఇమేజ్ కలిగి ఉంది. ఇప్పుడు కృతిని తీసుకోవడం ద్వారా మరింత క్రేజ్ పెరిగే అవకాశం ఉంది. ఇదిలా ఉంటే మరోవైపు కృతి మ్యాజిక్ మూమెంట్స్ బ్రాండ్ అంబాసిడర్ గా వ్యవహరించడంపై విమర్శలు కూడా వెలువెత్తుతున్నాయి. సొసైటీలో ఒక స్టార్ హీరోయిన్ ఇమేజ్ ఉన్న కృతి ఇలాంటి ఆల్కహాల్ బ్రాండ్స్ ని ప్రమోట్ చేయడమేంటి అని విమర్శిస్తున్నారు. డబ్బుల కోసం ఇలాంటి పనులు చేస్తారా? అంటూ ట్రోల్ చేస్తున్నారు. మరికొందరు ఆదిపురుష్ లో సీత వంటి పౌరాణిక పాత్రను పోషించిన కృతి ఇలాంటి వాటిని ప్రమోట్ చేయడమేంటి అని విమర్శిస్తున్నారు. ఒకప్పుడు పౌరాణిక పాత్రలు తారలు ఎంతో నిష్టగా ఉండేవారని . ఇప్పుడు మాత్రం కాసులకు కక్కుర్తి పడి అలా ఉండటం లేదని మండిపడుతున్నారు. ఒకవైపు సినిమాల్లో బిజీగా ఉంటూనే.. కమర్షియల్ యాడ్స్ లోనూ తన క్రేజ్ ని ప్రదర్శిస్తుంది. ఇటీవలే కృతి గంగూబాయి సినిమాలో మిమీ పాత్రకు నేషనల్ అవార్డు అందుకుంది. దీంతో కృతి ఇమేజ్ దేశవ్యాప్తంగా మరింత పెరిగింది.




## 'మాస్ జాతర' కు ముహూర్తం ఫిక్స్..

మాస్ మహారాజ్ రవితేజ , శ్రీలీల జంటగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ మాస్ జాతర . పక్కా మాస్ కమర్షియల్ ఎంటర్ టైనర్ గా రూపొందుతున్న ఈ చిత్రానికి భాను బోగరపు దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే ఈ మూవీ నుంచి విడుదలైన ప్రచార చిత్రాలు సూపర్ బజ్ క్రియేట్ చేశాయి. ఈ సినిమా ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న అభిమానులకు గుడ్ న్యూస్ చెప్పారు మేకర్స్. తాజాగా మూవీ రిలీజ్ డేట్ ప్రకటించారు. వినాయక చవితి సందర్భంగా ఆగస్టు 27న ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఎక్స్‌లో కొత్త పోస్టర్ రిలీజ్ చేశారు. ఇటీవలే 'Tu Mera Lover' అంటూ విడుదలైన మాస్ బీట్ రవితేజ ఫ్యాన్స్ కి ఫుల్ కిక్కిచ్చేలా ఉంది. ఈ సినిమా మాస్ మహారాజ్ అభిమానులకు వింటేజ్ వైబ్స్ ఇచ్చేలా ఉండబోతున్నట్లు తెలుస్తుంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్, శ్రీకర స్టూడియోస్ బ్యానర్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. భీమ్స్ సంగీతం అందిస్తున్నారు. 'ధమాకా ' బ్లాక్ బస్టర్ తర్వాత మరోసారి రవితేజ- శ్రీలీల జోడీగా కనిపించబోతున్నారు.



## ఆదర్శప్రాయుడు ఛత్రపతి శివాజీ మహారాజ్

**కౌటాల, మే 29 (ప్రభాత సమాచారం)**

ఆదర్శనీయుడు ఛత్రపతి శివాజీ మహ రాజ్ అని మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. గురువారం మండలంలోని గుడ్లబోరి గ్రామంలో ఏర్పాటు చేసిన శివాజీ విగ్రహాన్ని ఆయన ఆరె సం ఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాపరంగా, సామాజికపరంగా అభివృద్ధికి మార్గదర్శకుడుగా ఛత్రపతి శివాజీ మహరాజ్ అని కొనియాడారు. శివాజీ దేశంలోని ప్రజలందరికి ఎంతో మేలు చేశారన్నారు. ఆరె కులస్థులందరు విద్యా పరంగా, రాజకీయంగా, ఆర్థికంగా అభివృద్ధి సాధించాలన్నారు. కార్యక్రమంలో ఆరె సంఘం జిల్లా అధ్యక్షుడు జయరాం, రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాదారాం, జిల్లా గౌరవ అధ్యక్షుడు వానుపటేల్, మం డలాధ్యక్షుడు వసంత్రారావు, తిరుపతి, గోపాల్, భీకాజీ, ఎల్ములే దత్తు, రాధేశ్యాం, సునీల్, బాజీరావు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు ఏర్పాట్లు చేయాలి



**ఆదిలాబాద్, మే 29 (ప్రభాత సమాచారం)**

జూన్ 2న నిర్వహించనున్న రాష్ట్ర ఆ విర్భావ వేడుకలకు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని తన కార్యాలయంలో వివిధ శాఖలరులతో సమీక్ష నిర్వహించారు. శాఖలవారీగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. వేడుకల్లో భాగంగా సాయంత్రం 4గంటలకు సాంస్కృతిక కా ర్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రాజీవ్ యువ వికాసం లబ్ధిదారులకు మంజూరు పత్రాలు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. కలెక్టరేట్, జెడ్పీ, ప్రభుత్వ కార్యాలయాలు, పట్టణంలోని అన్ని జంక్షన్లను విద్యుద్దీపాలతో అలంకరించాలని సూచించారు. అడిషనల్ కలెక్టర్ శ్యామలాదేవి, ఆర్డీవో వినోద్కుమార్, మున్సిపల్ కమిషనర్ సీవీఎన్ రాజు, వివిధ శాఖల అధికారులున్నారు.

## రోస్టర్ ప్రకారమే ఉద్యోగుల పదోన్నతులు



**ఆసిఫాబాద్, మే 29 (ప్రభాత సమాచారం)**

ఉద్యోగుల పదోన్నతుల ప్రక్రియ రోస్టర్ ప్రకారమే చేపడుతున్నామని జీఎం విజయ భాస్కర్ రెడ్డి తెలిపారు. ఎస్సీ రోస్టర్ రిజిస్టర్ వెరిఫికేషన్ కార్పొరేట్ కమిటీ సభ్యులు గురువారం బెల్లంపల్లి ఏరియాలో పర్యటించారు. ఏరియా జీఎం కమిటీ సభ్యులకు గోలేటిలోని జీఎం కార్యాలయంలో స్వాగతం పలికి మొక్క అందించారు. అనంతరం ఏరియాలో పనిచేస్తున్న ఎస్సీ ఉద్యోగుల రోస్టర్ ను కార్పొరేట్ చీఫ్ లైసెన్ అధికారి దుర్గం రాంచందర్ తనిఖీ చేశారు. ఖాళీల భర్తీ, పదోన్నతులకు సంబంధించిన రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎస్వోటూజీఎం రాజమల్లు, ఏరియా సెక్యూరిటీ అధికారి ఉమాకాంత్, కమిటీ సభ్యులు రాజేశ్వర్, వెంకటేశ్వర్రావు, నాగేశ్వర్రావు, కె.తిరుపతి, ఎస్సీ ఉద్యోగుల సంక్షేమం సంఘం ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**ముథోల్, మే 29 (ప్రభాత సమాచారం)**

వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ బి. రాజేశ్ కుమార్ అన్నారు. కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశాల మేరకు వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో గురువారం భైంసా పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. డెంగీ వంటి ప్రమాదకర వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య చర్యలు, డ్రైడే పాటించడం, ఇతర కార్యక్రమాలకు ప్రణాళికలు రూపొందించారు. సమావేశంలో అర్బన్ పీహెచ్‌సీ వైద్యుడు కమలేశ్, కమలేశ్, కలీమొద్దీన్, శానిటరీ ఇన్స్పెక్టర్ అనీస్, సీహెచ్ గంగాధర్, సీడీపీవో రాజశ్రీ పాల్గొన్నారు. ముథోల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం సీజనల్ వ్యాధులపై మండల ప్రత్యే కాధికారి సుదర్శన్.. వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. వ్యాధులు ప్రబలకుండా నీటి ట్యాంకులు, డ్రెయినేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యంపై దృష్టి సారించాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీలత, ఎంపీడీవో శివ కుమార్, ఏఎన్ఎంలు, కార్యదర్శులున్నారు.

## తడిసిన ధాన్యం కొనుగోలు చేస్తాం

**ముథోల్, మే 29 (ప్రభాత సమాచారం)**

తడిసిన ధాన్యాన్ని కొంటామని.. రైతులు అధైర్యపడొద్దని స్పెషల్ ఆఫీసర్ సుదర్శన్ అన్నారు. బుధవారం రాత్రి కురిసిన వర్షాలకు మండలంలోని కొనుగోలు కేంద్రాల్లో వరిధాన్యం తడిసిపోయింది. గురువారం తహసీల్దార్ శ్రీలతతో కలిసి ఆయన కొనుగోలు కేంద్రం పరిశీలించి రైతులతో మాట్లాడారు. బోరిగాం గ్రామంలో వర్షానికి ఇబ్బందులు పడ్డ లోతట్టు ప్రాంతాల్లో ఆరు కుటుంబాలకు రెవెన్యూశాఖ తరుపున బియ్యం అందించినట్లు తెలిపారు. ఆర్ఎస్ఐ సరస్వతీ, సిబ్బంది ఉన్నారు.

**కొనుగోళ్లు పూర్తి చేయాలి...**

ధాన్యం కొనుగోళ్లను త్వరితగతిన పూర్తి చేయాలని తహసీల్దార్ కమల్ సింగ్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని అంబకంటి గ్రామంలో కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలోని నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.

## వాళ్లు కొంటాం అంటున్నారు.. వీళ్లు తిప్పిపంపుతున్నారు..!!

**నర్సాపూర్ (జి), మే 29 (ప్రభాత సమాచారం)**

ఆరుగాలం కష్టించి పండించిన పంటను అమ్ముకునే రైతులకు కష్టాలు తప్పడం లేదు. ఒకవైపు అధికారులు తడిచిన ధాన్యం కొంటామని చెబుతున్నారు. మరోవైపు మిల్లర్లు ధాన్యం సరిగా లేదని తిప్పిపంపుతున్నారు. మండలంలోని డొంగుర్గాంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోళ్లను చేపట్టారు. తురాటి గ్రామానికి చెందిన గొర్ల ప్రవీణ్కు చెందిన ధాన్యాన్ని ఈనెల 27న తూకం వేసి ట్రాక్టర్లలో కుంటాల రైస్ మిల్లుకు తరలించారు. ట్రక్ షీట్లో మాత్రం రైతు, రైస్ మిల్లు పేర్లు, కొనుగోలు చేసిన ధాన్యం బస్తాల వివరాలు ఏమీ లేకుండా తరలించారు. తరలించిన ధాన్యాన్ని రెండు మూడు రోజుల తర్వాత మిల్లర్లు తేమశాతం సరిగా లేదనే కారణంతో వెనక్కి పంపించారు. సదరు రైతు చేసేదేమీ లేక మళ్లీ ధాన్యాన్ని ఆరబెడుతున్నాడు.





## గద్దర్ అవార్డుల ప్రకటన

గద్దర్ తెలంగాణ సినిమా అవార్డుల వివరాలను అవార్డుల కమిటీ ఛైర్మన్ జయసుధ అవార్డులను ప్రకటించారు. దాదాపు 14 ఏళ్ల తర్వాత ప్రభుత్వం అవార్డులను ఇవ్వబోతోందని ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ దిల్ రాజు అన్నారు. ఎలాంటి ఒత్తిళ్లు, ప్రలోభాలు లేకుండా పారదర్శకంగా అవార్డులను ఎంపిక చేశామని జయసుధ చెప్పారు. అవార్డులు తమకు బూస్ట్ ఇస్తాయని.. ప్రభుత్వం తమకు ఫుల్ ఫ్రీడమ్ ఇచ్చిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , భట్టి విక్రమార్క , కోమటిరెడ్డి , దిల్ రాజుకు ధన్యవాదాలు తెలియజేశారు. 14 ఏళ్ల అనంతరం అవార్డులు ఇవ్వటం సంతోషమన్నారు. బెస్ట్ ఆఫ్ బెస్ట్ కే అవార్డులు వస్తున్నాయన్నారు. జూన్ 14న హైటెక్స్‌లో అవార్డుల ప్రదానం జరుగుతుందన్నారు. అలాగే 2014–23 సంవత్సరాలకు సంబంధించిన అవార్డులను త్వరలో ప్రకటిస్తామన్న జ్యూరీ ఛైర్‌పర్సన్ జయసుధ వెల్లడించారు.

**9 ఏళ్లుగా నిలిచిన అవార్డులు**

2014 జూన్‌నుంచి 2023 డిసెంబర్ 31 వరకు అంటే మొత్తం 14ఏళ్లకు గాను అవార్డులను వెల్లడించారు. ప్రతి ఏడాది ఒక్కో ఉత్తమ చిత్రానికి.. 2024కు సంబంధించి మొత్తం 11 కేటగిరీలలో అవార్డులను ప్రదానం చేయనున్నారు. ఈసారి మునుపెన్నడూ లేని విధంగా తెలుగు చిత్రాలతో పాటు ఉర్దూ చిత్రాలకు కూడా ప్రాధాన్యత ఇవ్వనున్నారు. ఉత్తమ దర్శకుడు, ఉత్తమ నటుడు సహా 21 మందికి వ్యక్తిగతంగా అవార్డులు వరించాయి. వాటితో పాటు స్పెషల్ జ్యూరీ అవార్డులను కూడా ప్రకటించారు. సినీ ఇండస్ట్రీకి అమూల్య సేవలందించిన ఎన్టీఆర్, పైడి జయరాజ్ , బీఎన్ రెడ్డి, నాగిరెడ్డి, చక్రపాణి, కాంతారావు, రఘుపతి వెంకయ్య పేర్లతో స్పెషల్ అవార్డులను కూడా ప్రదానం చేయనున్నారు.

**ఈ క్రెడిట్ నాది కాదు: అల్లు అర్జున్**

తెలంగాణ ఫిల్మ్ అవార్డ్స్ 2024లో భాగంగా గద్దర్ అవార్డు రావడం పట్ల అల్లు అర్జున్ సంతోషం వ్యక్తం చేశారు. 'ఈ చిత్రానికి గాను ఉత్తమ నటుడి అవార్డును అందుకోవడం గౌరవంగా భావిస్తున్నాను" అని ఆయన పేర్కొన్నారు. ఇంతటి ప్రతిష్ఠాత్మకమైన గౌరవాన్ని అందించినందుకు తెలంగాణ ప్రభుత్వానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ అవార్డు దక్కడం వెనుక చిత్ర బృందం కృషి ఎంతో ఉందని అల్లు అర్జున్ అన్నారు. "ఈ క్రెడిట్ అంతా నా దర్శకుడు సుకుమార్, నా నిర్మాతలకు, మొత్తం పుష్ప బృందానికి చెందుతుంది. సినిమా విజయం కోసం అహర్నిశలు శ్రమించిన ప్రతి ఒక్కరినీ గుర్తు చేసుకున్నారు. ఈ పురస్కారాన్ని తన అభిమానులకే అంకితమిస్తున్నట్లు అల్లు అర్జున్ ప్రకటించారు.

### గద్దర్ అవార్డులు వీరికే

ఉత్తమ చిత్రం:- కల్కి
ఉత్తమ రెండో చిత్రం:- పొట్టేల్
ఉత్తమ మూడో చిత్రం:- లక్కీ భాస్కర్
ఉత్తమ నటుడు: అల్లు అర్జున్ (పుష్ప-2)
ఉత్తమ నటి : నివేదా థామస్ (35 చిన్న కథకాదు)
ఉత్తమ డైరెక్టర్: నాగ్ అశ్విన్ (కల్కి)
ఉత్తమ సహాయ నటుడు: ఎస్‌జే సూర్య (సరిపోదా శనివారం)
ఉత్తమ సహాయ నటి: శరణ్య ప్రదీప్ (అంబాజీపేట మ్యారేజ్‌బ్యాండ్)
ఉత్తమ హాస్యనటుడు :- సత్య, వెన్నెల కిషోర్ (మత్తు వదలరా)
ఉత్తమ సంగీత దర్శకుడు:- భీమ్స్ (రజాకార్)
ఉత్తమ స్టోరీ రైటర్:- శివ పాలడుగు
ఉత్తమ స్క్రీన్‌ప్లే:- వెంకీ అట్లూరి (లక్కీ భాస్కర్)
ఉత్తమ గాయకుడు:- సిద్ధ్ శ్రీరామ్ (ఊరుపేరు భైరవకోన)
ఉత్తమ గాయని: శ్రేయా ఘోషల్ (పుష్ప-2)
ఉత్తమ కొరియోగ్రాఫర్ : గణేష్ ఆచార్య (దేవర)
స్పెషల్ జ్యూరీ అవార్డు: - దుల్కర్ సల్మాన్ (లక్కీభాస్కర్)
స్పెషల్ జ్యూరీ అవార్డు:- అనన్య నాగళ్ల (పొట్టేల్)
బెస్ట్ డెబ్యూ ఫిల్మ్ డైరెక్టర్:- యధువంశీ (కమిటీ కుర్రాళ్లు)
2024 ఉత్తమ బాలల చిత్రం: 35 చిన్న కథకాదు
బెస్ట్ ఎన్విరాన్‌మెంట్ హెరిటేజ్- హిస్టరీ విభాగం:- రజాకార్
నేషనల్ ఇంటిగ్రిటీ - సోషల్ అప్‌లిఫ్ట్ విభాగం: కమిటీ కుర్రోళ్లు



## గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం

**జైనథ్, మే 29 (ప్రభాత సమాచారం)**

భోరజ్ మండలంలోని తర్మం బ్రిడ్జి వద్ద మంగళవారం వరద నీటిలో గల్లంతైన దత్తు మృతదేహం గురువారం పూసాయి గ్రామ సమీపంలో లభ్యమైనట్లు జైనథ్ ఎస్సై గౌతమ్ పవార్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రిమ్స్‌కు తరలించారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

## పాముకాటుతో ఎద్దు మృతి

**కెరమెరి, మే 29 (ప్రభాత సమాచారం)**

కెరమెరి మండలంలోని శివగూడలో టేకం గుండయ్యకు చెందిన ఎద్దును గురువారం పాము కాటు వేయడంతో మృతి చెందింది. మేతకోసం వెళ్లిన ఎద్దు సాయంత్రమైనా ఇంటికి రాకపోవడంతో గుండయ్య మేత మేస్తున్న ప్రదేశానికి వెళ్లిచూడగా మృతి చెంది కనిపించింది. ఎద్దు కాలుకు రెండు పాము కాట్లు కనిపించాయన్నాడు. ఎద్దు విలువ రూ.50 వేలు ఉంటుందని, ప్రభుత్వం ఆదు కోవాలని గుండయ్య కోరుతున్నాడు.

## గంజాయి సేవించిన వ్యక్తిపై కేసు

**ఆదిలాబాద్, మే 29 (ప్రభాత సమాచారం)**

గంజాయి సేవించిన బంగారుగూడకు చెందిన ఫేరోజ్ ఖాన్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై విష్ణువర్ధన్ తెలిపారు. పాచ్చర సర్వీస్ రోడ్డు ప్రాంతంలో గురువారం అనుమానాస్పదంగా తిరుగుతుండ వారిని విచారించి పరీక్షలు నిర్వహించగా పాజిటీవ్ నిర్ధారణ అయినట్లు పేర్కొన్నారు. దీంతో ఫెరోజ్‌ను ఆదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు వివరించారు.

## కుక్కల దాడిలో నీలుగాయికి గాయాలు

**బోథ్, మే 29 (ప్రభాత సమాచారం)**

బోథ్ మండలంలోని కంటెగాం గ్రామ సమీపంలోని అడవిలో బుధవారం సాయంత్రం కుక్కలు దాడి చేయ డంతో నీలుగాయికి గాయాలయ్యాయి. గమనించిన గ్రామస్తులు అటవీ అధికారులకు సమాచారం అందించారు. ఆటవీశాఖ అధికారులు పశువైద్యాధికారులను పిలిపించి చికిత్స చేయించి అడవిలో వదిలేశారు.

## వీధి కుక్కల దాడిలో ముగ్గురికి తీవ్ర గాయాలు

**ఆసిఫాబాద్, మే 29 (ప్రభాత సమాచారం)**

మండలంలోని బూర్గుడు ఎస్సీ కాలనీలో గురువారం వీధికుక్కల దాడిలో ముగ్గురికి తీవ్రగాయాలయ్యాయి. గ్రామానికి చెందిన కళావతి, లక్ష్మి, లస్మ బాయి ఇంటి ముందు కూర్చుని ఉండగా వీధి కుక్కలు ఒక్కసారిగా దాడి చేశాయి. ముగ్గురికి గాయాలు కావడంతో ప్రభుత్వ అసుపత్రికి తరలించి చికిత్స చేయించారు.

## రైలులోంచి కిందపడి వ్యక్తి

**బెల్లంపల్లి, మే 29 (ప్రభాత సమాచారం)**

రైలులోంచి కిందపడి ఒకరు మృతి చెందినట్లు బెల్లంపల్లి జీఆర్పీ హెడాకానిస్టేబుల్ కె.సురేష్ గౌడ్ తెలిపారు. నాగపూరు చెందిన నిషాంత్ (42) బుధవారం రాత్రి హుబ్లీలో ఉన్న తన బంధువుల ఇంటికి వారణాసి ఎక్స్‌ప్రెస్‌లో బయలుదేరాడు. రైలు బెల్లంపల్లి రైల్వే స్టేషన్‌కు చేరుకోగానే నిషాంత్ రైలులో నుంచి కింద పడిపోవడంతో తీవ్రగాయాలయ్యాయి. స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృత దేహానికి పంచనామా, పోస్టుమార్టం నిర్వహించి భార్య పూర్వీకి అప్పగించినట్లు హెడ్‌కానిస్టేబుల్ తెలిపారు.

# మొక్కజొన్నల దోపిడీ ముఠా అరెస్ట్

**నిర్మల్, మే 29 (ప్రభాత సమాచారం)**

3.25 క్వింటాళ్ల మొక్కజొన్నలను లారీనుంచి చోరీ చేసిన కేసులో ఇద్దరిని అరెస్ట్ చేసి పోలీసులు రిమాండ్‌కు పంపించారు. కుంటాల మండలం కల్లూరు గ్రామానికి చెందిన బొద్దుల శ్రీనివాస్ కు చెందిన 325 క్వింటాళ్ల మక్కలను ఏప్రిల్ 23వ తేదీన ఒక వ్యక్తి లారీలో లోడ్ చేసి తీసుకెళ్తానంటూ, మోసగించి, మక్కలను చోరీచేశా డు. చోరీ జరిగిన విషయాన్ని ఆలస్యంగా గుర్తించిన బాధితుడు నర్సాపూర్ (జి) పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. అనంతరం పోలీసు విచారణలో రాజీవ్ నగర్ తాండకు చెందిన బాదావత్ సంతోష్, నిజా మాబాద్ చెందిన అబ్దుల్ రజాక్ లు లోడును కామా రెడ్డి సమీపంలోని స్నేహ చికెన్ ఫార్మ్ గోదాంకు పీవీ ఏజెన్సీ ద్వారా విక్రయించి రూ.7.48 లక్షలు సొమ్ము చేసుకున్నట్లు పోలీసులు గుర్తించారు. బైంసా నుంచి నిర్మల్ వైపు వెళ్తున్న ఇద్దరు నిందితులను పోలీసులు గుర్తించి గురువారం అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. నేరస్థుల నుంచి రెండు లారీలు మూడు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకు న్నారు. ఈ ఘటనలో ఇతరుల పాత్ర ఉన్నట్లు గు ర్తించామని, వారిని కూడా విచారించి అదుపులోకి తీసుకుంటామని పోలీసులు తెలిపారు. కేసును పరిశోధించిన




నిర్మల్ రూరల్ సీఐ మున్నూరు కృష్ణ, ఎస్సై సాయి కిరణ్ ను జిల్లా ఎస్పీ జానకి షర్మిల అభినందించారు.

## ఉరేసుకుని ఒకరి ఆత్మహత్య



**మంచిర్యాల, మే 29 (ప్రభాత సమాచారం)**

జిల్లా కేంద్రంలోని రాజవ్‌నగర్‌కు చెందిన కొండేటి సతీశ్ (38) ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఏఎస్సై సత్తయ్య తెలిపారు. మేస్త్రీపని చేసుకుంటూ జీవనం సాగిస్తున్న సతీశ్ ఇటీవల రెండు ప్లాట్లు కొనుగోలు చేసి ఇంటినిర్మాణం చేపట్టాడు. ఈక్రమంలో అప్పులు చేశాడు. అంతేకాకుండా కొంతకాలంగా భార్యపై అనుమానం పెంచుకోవడంతో ఇద్దరి మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. పలుమార్లు పెద్దల సమక్షంలో పంచాయితీలు సైతం జరిగాయి. ఒకవైపు అప్పులబాధ, మరోవైపు కుటుంబ సమస్యలతో మనస్తాపానికి గురయ్యాడు. బుధవారం రాత్రి ఎప్పటిలాగే వరండాలో ఒంటరిగానే పడుకున్నాడు. తెల్లవారేసరికి రేకుల షెడ్డుకు ఉరేసుకుని కనిపించాడు. మృతిపై పలు అనుమానాలు ఉన్నాయని అతని తండ్రి మల్లయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు గురువారం కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఏఎస్సై తెలిపారు.

## వాటర్ ట్యాంకు ఎక్కి యువకుడి హల్చల్



**మంచిర్యాల, మే 29 (ప్రభాత సమాచారం)**

తనకు న్యాయం చేయాలని ఓ యువకుడు గురువారం పట్టణ పరిధిలోని వాటర్ ట్యాంకు ఎక్కి హల్చల్ చేశాడు. ఎస్సై ఉపేందర్ రావు న్యాయం చేస్తానని హామీ ఇవ్వడంతో కిందకు దిగాడు. ఈ సందర్భంగా బాధితుడు జాబ్రీ జమీల్ మాట్లాడుతూ తనది విలేజ్ నస్పూర్ గ్రామమని, నస్పూర్ శివారు సర్వే నంబర్ 22లోని 6 ఎకరాల భూమిని మహ్మద్ ఫిరోజ్ ఖాన్, మరి కొందరితో కలిసి 2015 లో కొనుగోలు చేశామన్నాడు. అందులో తనకు పది శాతం వాటా ఉందన్నాడు. కొంత కాలం తర్వాత ఫిరోజ్ ఖాన్ తన పదిశాతం వాటా కింద రూ. 30 లక్షలు ఇస్తానని 2016లో అగ్రిమెంట్ చేసుకుని రూ. 2.50 లక్షలు చెల్లించాడన్నారు. మిగిలిన డబ్బులు ఇవ్వకుండా భూమిని ఇతరులకు అమ్ముకున్నారని ఆరోపించారు. రెండు రోజుల్లో న్యాయం చేయాలని, లేనిపక్షంలో కుటుంబ సభ్యులతో సహా ఆత్మహత్య చేసుకుంటామన్నారు. అనంతరం యువకుడిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

## భర్త వేధింపులతో భార్య ఆత్మహత్య



**ఆదిలాబాద్, మే 29 (ప్రభాత సమాచారం)**

భర్త వేధింపులు తాళలేక భార్య ఆత్మహత్య చేసుకున్న సంఘటన భోరజ్ మండలంలోని రాంపూర్(టి)లో గురువారం చోటు చేసుకుంది. జైనథ్ ఎస్సై గౌతమ్ పవార్ తెలిపిన వివరాల మేరకు జైనథ్ మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన శంకర్‌కు భోరజ్ మండలంలోని రాంపూర్(టి) గ్రామానికి చెందిన సురేఖ (35)తో 13 ఏళ్ల క్రితం వివాహమైంది. దంపతులకు కుమారుడు, కూతురు ఉన్నారు. కొంతకాలంగా శంకర్ మద్యానికి బానిసయ్యాడు. ఇంటికి వచ్చి భార్యను వేధిస్తుండడంతో పుట్టింటికి వెళ్లిపోయింది. బుధవారం రాత్రి మద్యం మత్తులో అత్తారింటికి వెళ్లి భార్యతో గొడవకు దిగడంతో కుటుంబ సభ్యులు 100కు సమాచారం అందించారు. పోలీసులు స్టేషన్‌కు తీసుకెళ్లి కౌన్సెలింగ్ ఇచ్చి వదిలిపెట్టారు. గురువారం ఉదయం మరోసారి అత్తారింటికి వెళ్లి భార్యతో గొడవకు దిగాడు. దీంతో మనస్తాపానికి గురైన సురేఖ ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. శంకర్ పారిపోయేందుకు ప్రయత్నించగా స్థానికులు పట్టుకొని పోలీసులకు అప్పగించారు. అయితే ఇది ఆత్మహత్య కాదని, ఆమె భర్త ఉరివేసి హత్యచేశాడని ఆరోపిస్తూ ఆందోళనకు దిగారు. డీఎస్పీ ఎల్.జీవన్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని ఆందోళనకారులను సముదాయించారు. మృతురాలి తల్లి రాధ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.



## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు దుర్మరణం

**ఆదిలాబాద్, మే 29 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ జిల్లాలో బుధవారం అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఇద్దరు యువకులు దుర్మరణం పాలయ్యారు. వివరాల ప్రకారం.. ఆదిలాబాద్ పట్టణంలోని ఖానాపూర్ కాలనీకి దాడి ఆకాశ్(21), అల్లకొండ కళ్యాణ్(22) ద్విచక్ర వాహనంపై అదిలాబాద్ వైపు వెళ్తుండగా మావల సమీపంలో మూలమలుపు ప్రాంతంలో గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. దీంతో ఆకాశ్ అక్కడికక్కడే మృతి చెందగా కళ్యాణ్ కు తీవ్ర గాయాలయ్యాయి. అతడిని రిమ్స్ కు తరలించగా చికిత్స పొందతూ గురువారం ఉదయం మృతి చెందాడు. ఈ మేరకు మావల పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. దీంతో ఇరు కుటుంబాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## పోడు భూమి దున్నుతున్న ట్రాక్టర్ స్వాధీనం

**బెజ్జూర్, మే 29 (ప్రభాత సమాచారం)**

మత్తడి ఏరియాలో పోడు భూమి దున్నుతున్న ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకున్నట్లు బెజ్జూర్ రేంజ్ అధికారి శ్రావణ్ కుమార్ తెలిపారు. బుధవారం రాత్రి పోడు భూములను దున్నుతుండగా, ట్రాక్టర్లు పట్టుకొని స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు.

## యువకుడి బలవన్మరణం

**తలమడుగు, మే 29 (ప్రభాత సమాచారం)**

తలమడుగు మండలంలోని కొత్తూర్ గ్రామానికి చెందిన ఉల్లెంగుల రవి (36) ఉరే సుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఖుర్షీద్ నగర్‌లోని ఓ ఇంట్లో అద్దెకు ఉంటున్న రవి ఆర్థిక పరిస్థితుల కారణంగా ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు టూ టౌన్ సీఐ కరుణాకర్ రావు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు వివరించారు.

## ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ మోసం చేసిన వ్యక్తి అరెస్ట్




**ఆదిలాబాద్, మే 29 (ప్రభాత సమాచారం)**

ఎక్సైజ్ శాఖలో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ ఫేక్ జాబ్ ఐడి కార్డులను ఫేక్ లెటర్ లను తయారుచేసి బాధితులను మోసం చేసి వారి వద్ద నుండి ఏడు లక్షల ఐదువేల రూపాయలను వసూలు చేసిన నిందితుడు హైదరాబాద్ అల్కాపురి కాలనీకి చెందిన వినయ్ కుమార్ పై కేసు నమోదు చేయడం జరిగిందని, ఈరోజు అరెస్టు చేశామని ఆదిలాబాద్ ఒకటో పట్టణ సీఐ బి సునీల్ కుమార్. బాధితుడు గంగాధర్ ఫిర్యాదుతో ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి విచారణ చేపట్టగా వినయ్ కుమార్ ను ఈరోజు అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. విచారణలో వినయ్ తో పాటు రమేష్ అనే వ్యక్తి కూడా నేరం చేసినట్లు తెలిసిందని అతనిపై కూడా కేసు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. నిందితుని వద్ద నుండి ఒక సెల్ ఫోను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ నమ్మబలికే మాటలు చెప్పే వారి మాయమాటలు నమ్మవద్దని సూచించారు. ఎవరైనా అలాంటి చర్యలకు పాల్పడితే జిల్లా పోలీసు యంత్రాంగాన్ని సంప్రదించాలని తెలిపారు. జిల్లా పోలీసు యంత్రంగా ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తూ అందుబాటులో ఉంటుందని తెలిపారు.

# రిమ్స్ ఆసుపత్రిని పరిశుభ్రంగా ఉంచాలి

## ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా




**ఆదిలాబాద్, మే 29 (ప్రభాత సమాచారం)**
జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆస్పత్రితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షిషా సూచించారు. గురువారం ఇన్ఫెక్షన్ కంట్రోల్ కమిటీ సభ్యులకు ఫైండ్ ఇండియా సంస్థ గాలి ద్వారా సంక్రమణ వ్యాధుల నివారణపై శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సంక్రమిత వ్యాధులు సోకకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి రిమ్స్‌ను ఇన్ఫెక్షన్ ఫ్రీ ఆసుపత్రిగా మార్చాలని అన్నారు. ఈ కార్య క్రమంలో రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్, వైద్యులు డా.సుమలత, అశోక్, సత్యనారాయణ ఆస్పత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





## ఇంటర్ సప్లిమెంటరీ మూల్యాంకనం ప్రారంభం

**మంచిర్యాల, మే 29 (ప్రభాత సమాచారం)**
జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల మూల్యాంకనం గురువారం ప్రారంభమైంది. మొదటి రోజు తెలుగు, ఇంగ్లిష, గణితం, పొలిటికల్ సైన్స్ సబ్జెక్టుల మూల్యాంకనం చేశారు. మూల్యాంకనానికి నియమించిన 120 మంది రిపోర్టు చేశారు. డీఐఈవో అంజయ్య పర్యవేక్షణలో మూల్యాంకనం కోసం సమన్వయ సమావేశం అసిస్టెంట్ ఆఫీసర్, చీఫ్ ఎగ్జామినర్, అసిస్టెంట్ ఎగ్జామినర్, సబ్జెక్టు విషయ నిపుణులతో జరిగింది. స్పాట్ వాల్యూయేషన్‌పై అవగాహన కల్పించారు. మొదటి రోజు ఒక్కొక్కరికి 15 చొప్పున జవాబు పత్రాలు ఇచ్చినట్లు డీఐఈవో అంజయ్య తెలిపారు.

## నేడు ఛలో రాళ్ల బోరిగాం

**నిర్మల్, మే 29 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా ముథోల్ మండలంలోని రాళ్ల బోరుగంలో మే 12న దళితులపై జరిగిన దాడిని నిరసిస్తూ మే 30న ఛలో రాళ్ల బోరిగాం కార్యక్రమానికి సంబంధించిన గోడప్రతులను విడుదల చేశారు. ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మాల మహానాడు మామడ మండల అధ్యక్షుడు దేవుళ్ళ మధుకర్ తెలిపారు. దళితులపై అగ్ర వర్ణాలు చేస్తున్న అమానుష దాడిని నిరసిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



# సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలి



**ముథోల్, మే 29 (ప్రభాత సమాచారం)**
నేటి ఆధునిక కాలంలో మన సంస్కృతి, సంప్రదాయాలను విస్మరిస్తున్నారని, ప్రతి ఒక్కరూ వాటిని కాపాడుకోవాలని విశ్వ మాంగళ్య సభ దక్షిణ భారత ఇంచార్జీ గాయత్రి లోప్టే అన్నారు. గురువారం భైంసాకు వచ్చిన ఆమె స్థానిక బీజేపీ నాయకులతో కలిసి మాట్లాడారు. మహిళలకు మన దేశ సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార, వ్యవహారాలపై వివరించేందుకు విశ్వమాంగల్య సభ ఆధ్వర్యంలో కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా మహిళలకు ధ్యానం, ప్రాణాయామం, యోగా, శ్లోకాలు నేర్పిస్తున్నట్లు వివరించారు. మహిళల్లో దేశభక్తిని పెంపొందింపచేయడం, విద్యార్థి దశ నుంచే బాలికలకు మాతృత్వంపై అవగాహన కల్పించడం ప్రధాన లక్ష్యమన్నారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు అలివేణి, మండల అధ్యక్షులు సుష్మారెడ్డి, పట్టణ అధ్యక్షుడు రాము పాల్గొన్నారు.

# బక్రీద్‌ను శాంతియుతంగా జరుపుకోవాలి

## ఏఎస్పీ ఉపేంద్రారెడ్డి, ఆర్డీవో రత్నకల్యాణి

**నిర్మల్, మే 29 (ప్రభాత సమాచారం)**
బక్రీద్ పండుగను శాంతియుతంగా జరుపుకోవాలని నిర్మల్ జిల్లా ఏఎస్పీ ఉపేంద్రారెడ్డి, ఆర్డీవో రత్న కల్యాణి సూచించారు. జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో గురువారం శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. రానున్న బక్రీద్ పండుగకు మున్సిపల్, గ్రామపంచాయతీ అధికారులు ఏర్పాట్లు చేయాలని సూచించారు. విద్యుత్, తాగునీటి సౌకర్యం కల్పించాలన్నారు. గోవుల అక్రమ రవాణా జరగకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని చెప్పారు. అక్రమంగా



గోవులను వధిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, అర్బన్ తహసీల్దార్ రాజు, పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

# గజ్జల రాజుల్ దేవతకు ఆదివాసీల విత్తన పూజలు

**ఇంద్రవెల్లి, మే 29 (ప్రభాత సమాచారం)**
మండలంలోని ఖైర్దాడ, పొల్లు గూడ గ్రామాల ఆదివాసీ రైతులు వాల్గొండ అటవీ ప్రాంతంలోగల గజ్జల రాజుల్ దేవతకు గురువారం విత్తన పూజలు నిర్వహించా రు. ఖరీఫ్‌లో వర్షాలు పుష్కలంగా కురువాలని, పంటలు బాగా పండాలని, అటవీ జంతువుల నుంచి పంటలను రక్షించాలని మొక్కినట్లు వారు తెలిపారు. ఆదివాసీ పెద్దలు కోరెంగా లింగు, ఆత్రం శంకర్, జుగ్నాక్ కాశీరాం, జుగ్నాక్ భారత్, మర్సుకోల నాందేవ్, లింబారావ్, సిడాం భుజంగ్ రావ్ ఉన్నారు.



## రావి శ్రీనివాస్‌పై కేసు నమోదు

**కాగజ్‌నగర్, మే 29 (ప్రభాత సమాచారం)**
ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబును అసభ్య పదజాలంతో ధూషించిన కాంగ్రెస్ నాయకుడు రావి శ్రీనివాస్‌పై కేసు నమోదు చేసినట్లు టౌన్ ఎస్సై సురేశ్ గురువారం తెలిపారు. సోషల్ మీడియాలో అసభ్య పదజాలంతో దూషిస్తూ పోస్టు చేసినట్లు తెలిపారు. రావి శ్రీనివాస్‌పై చర్యలు తీసుకోవాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు శివ కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు.

**బెజ్జూర్‌లో రావి శ్రీనివాస్ పోలీసులకు ఫిర్యాదు...**
ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రావి శ్రీనివాస్‌పై చర్యలు తీసుకోవాలని గురువారం బీజేపీ కార్యకర్తలు బెజ్జూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు జాడి తిరుపతి, మండల మాజీ అధ్యక్షుడు దిగంబర్, వసీఉల్లాఖాన్, తాళ్ల ఇందిరా, రాజారామ్, ప్రవీణ్, కిష్టయ్య, కృష్ణ, శ్యాం సుందర్, రుషి, గోపాల్, మోహన్, పాల్గొన్నారు.

## హోరాహోరీగా క్రికెట్ ఎంపిక పోటీలు

**మంచిర్యాల, మే 29 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లా క్రికెట్ అసోసియేషన్, హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా క్రికెట్ జట్టును ఎంపిక చేసేందుకు నిర్వహిస్తున్న పోటీలు మూడోరోజు గురువారం హోరాహోరీగా సాగాయి. మంచిర్యాల పట్టణంలోని ఉషోదయ స్కూల్‌లో గ్రీన్, బ్లూ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో బ్లూ జట్టు 268 పరుగులు చేసి విజయం సాధించింది. హాజీపూర్ మండలంలోని గుడపేట 13వ పోలీసు బెటాలియన్‌లో నిర్వహించిన పోటీల్లో యెల్లో జట్టు 165 పరుగులు చేసి విజయం సాధించింది. మందమర్రిలోని సింగరేణి మైదానంలో జరుగుతున్న పోటీల్లో వైట్ జట్టు 229 పరుగులు చేసి విజయం సాధించిందని హెచ్‌సీఏ కోచ్ ప్రదీప్ తెలిపారు.



# జీపీవోల నియమాక ప్రక్రియ వేగవంతం



**ఆదిలాబాద్, మే 29 (ప్రభాత సమాచారం)**
గ్రామ రెవెన్యూ వ్యవస్థ పునర్వ్యవస్థీకరణలో భాగంగా తెరపైకి తెచ్చిన గ్రామపాలన అధికారి (జీపీవో) పోస్టుల భర్తీ ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం వేగవంతం చేసింది. ఈ పోస్టుల కోసం దరఖాస్తు చేసుకున్న 83 మంది పూర్వ వీఆర్వో, వీఆర్ఎలకు ఈ నెల 25న రాత పరీక్ష నిర్వహించింది. పరీక్షకు 73 మంది హాజరైన సంగతి తెలిసిందే. కాగా, పరీక్ష ఫలితాలు వెల్లడించని ప్రభుత్వం సదరు అభ్యర్థులు ఏ జిల్లాలో పనిచేసేందుకు ఆసక్తి ఉన్నార నే దానిపై ఆప్షన్లు కోరింది. ఇందుకు గురువారమే తుది గడువుగా ప్రకటించింది. దీంతో 68 మంది అభ్యర్థులు కలెక్టరేట్ ఏవో వర్ణను కలిసి ఆప్షన్ ఫాంలు అందజేశారు. ఇందులో 66మంది జిల్లాలో పని చేసేందుకు ఆసక్తి చూపగా మరో ఇద్దరు ఇతర జిల్లాలకు అప్షన్లను అందజేసినట్లు అధికారులు తెలిపారు. వీరందరికీ ప్రభుత్వం జూన్ 2న ఉద్యోగ నియమాక పత్రాలు అందజేయనున్నట్లు సమాచారం.

# ఆదివాసీల అంతానికి కేంద్రం కుట్ర

■ అటవీ సంపదను సంపన్నులకు దోచిపెట్టే ప్రయత్నం ■ సంస్కృతి, సంప్రదాయాలు కాపాడుకుందాం
■ భద్రాది కొత్తగూడెం జిల్లాలో ఆత్మీయ సమ్మేళనంలో ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్



**ఖమ్మం, మే 29 (ప్రభాత సమాచారం)**

ఆదివాసీ జాతిని అంతం చేయాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఖానాపూర్ నియోజక వర్గ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ అన్నారు. భద్రాద్రి కొత్త గూడెం జిల్లాలో జరిగిన తెలంగాణ ఆదివాసీ బుని యాధి కార్యకర్తల సమావేశంలో జిల్లా ఇంచార్జీ మంత్రి సీతక్కతో కలసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మణిపూర్, అసోం, నాగా లాండ్, ఛత్తీస్గఢ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లోని ఆదివాసీలపై కేంద్ర ప్రభుత్వం పలు ఆపరేషన్ల పేరుతో దాడులు చేస్తూ అక్రమ కేసులు పెడుతోందని విమర్శించారు. ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలు కాపాడుకుందా మని, బీజేపీ, బీఆర్ఎస్ ఆదివాసీల సంస్కృతి, సం ప్రదాయాలను విచ్ఛిన్నం చేసి, నూతన సంస్కృతిని వారి లో చొప్పించే ప్రయత్నం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి, కుట్రలను తిప్పి కొట్టాలని పిలు పునిచ్చారు. రాజ్యాంగంలోని ఐదు, ఆరు చట్టాల ప్రకా రం ఏజెన్సీ ప్రాంతాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేయాలం టే స్థానిక గిరిజనులతో గ్రామసభలు నిర్వహించి అమో దించాక నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని, కానీ అలాంటిది ఏమీ లేకుండానే మోడీ ప్రభుత్వం ఖరీదైన అటవీ సంపదను కార్పొరేట్ సంస్థలకు అప్పగించే ప్రయత్నం చేస్తోందని, ఎదురుతిరిగిన వారిపై నక్సలై ట్లు అనే ముద్ర వేసి అడ్డు తొలగిస్తోందని ఆరోపించా రు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఆగస్టు 9న ఢిల్లీలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని చెప్పారు. గిరిజనులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే ఐటీడీఏలను గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని విమర్శించారు. నాడు రద్దు చేసిన జీఓలను తిరిగి తమ ప్రభుత్వం పునరుద్ధరిస్తోందని, ఐటీడీఏలకు పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.




# నేడు ఎమ్మెల్సీ కవిత రాక

■ సింగరేణి జాగ్రుతి కమిటీలు ప్రకటించిన తర్వాత మొదటిసారిగా..
■ కవిత పర్యటనపై బీఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్కంఠ

**శ్రీరాంపూర్, మే 29 (ప్రభాత సమాచారం)**



తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత శుక్రవారం జిల్లాలో పర్యటించనున్నారు. శ్రీరాం పూర్ బస్టాండ్‌లోని సింగరేణి కార్మికుని విగ్రహా నికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తారు. అనంతరం జాగృతి కార్యకర్తలు తీగల్‌పహడ్ లోని కందుల ప్రశాంత్, నస్పూర్ తోళ్లవాగు సమీపంలో శశి ఇళ్లకు వెళ్తారు. గౌతమినగర్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన సీనియర్ జర్నలిస్టు మునీర్ కుటుం బాన్ని పరామర్శిస్తారు. లక్షెట్టిపేట పట్టణంలో జాగృతి సోషల్ మీడియా కార్యకర్త నిశా ఇంటికి వెళ్తారు. ఈ పర్యటనల కోసం ఆమె అనుచరులు ఏర్పాట్లు చేశా రు. బీఆర్ఎస్ పార్టీపై ఆమె ఇటీవల సంచలన ప్రకటనలు చేసి నేపథ్యంలో నేటి పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. తాజాగా సింగరేణిలో ప్రత్యేక సింగరేణి జాగృతి కమిటీలు ప్రకటించిన తర్వాత మొదటిసారిగా వస్తున్న ఆమెకు గులాబీ శ్రేణులు స్వాగతం పలుకుతారా లేదా అనే స్పష్టత లేదు. టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షురాలిగా ఉన్న ఆమె సింగరేణికి వస్తున్నా నాయకులకు సమాచారం లేదని తెలిసింది.

## స్వర్ణ వాగులో చెక్ డ్యాంలను

# బ్లాస్టింగ్ చేసి పేల్చివేసిన అధికారులు

**నిర్మల్, మే 29 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా స్వర్ణ వాగులో చెక్ డ్యామ్‌లను బ్లాస్టింగ్ చేసి నీటిపారుదల శాఖ అధి కారులు పేల్చివేశారు. వర్షాకాలంలో నిర్మల్ పట్టణంలోని జివిఎస్ఆర్ కాలనీ సహాపలు ప్రాంతాలు వరద ముంపునకు గురవుతున్నాయన్న కారణంగా ఉన్నత స్థాయిలో సమీక్షిం అధికారులు చెక్ డ్యామ్‌లను పేల్చివేశారు. సుమారు 27 కోట్లు ఖర్చుపెట్టి స్వర్ణ వాగుపై పలుచోట్ల చెక్ డ్యాములు నిర్మించారు. దీంతో వాగుకు ఇరువైపులా ఉన్న వ్యవసాయ క్షేత్రాలకు నీటి కొరత లేకుండా పోయింది భూగర్భ జలాలు కూడా బాగా పెరిగాయి. భారీ ఎండాకాలంలో కూడా వాగు ఎండిపోకుండా ఉండేది. కానీ భారీ వర్షాలతో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పూర్తి గేట్లు ఎత్తిన సమయంలో స్వర్ణ ప్రాజెక్టు నుంచి కూడా వరద వచ్చి నిర్మల్ పట్టణంలోని పలు లోతట్టు ప్రాంతాలు కాలనీలు ముంపునకు గురవుతున్నాయి. దీనిపై ప్రజలు అనేక ఫిర్యాదులు చేయడంతో నీటిపారుదల శాఖ అధికారులు గురువారం పేల్చివేశారు.



## కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల

# కమిటీలో పీఎస్సార్‌కు చోటు

**మంచిర్యాల, మే 29 (ప్రభాత సమాచారం)**



తెలంగాణ కాంగ్రెస్ కమిటీలో ఏర్పాటు చేసిన పలు కమిటీలను అధిష్టానం ఆమోదించింది. తెలంగాణ కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కమి టీలో సభ్యుడిగా జిల్లాకు చెందిన మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావుకు చోటు దక్కింది. కమిటీలో మీనాక్షి నటరాజన్తోపాటు పీసీసీ అధ్యక్షుడు, సీఎం, డిప్యూటీ సీఎం తదిత రులు 22 మంది సభ్యులుగా ఉన్నారు. నలుగురు ఎక్స్ అఫిషియో సభ్యులతో పాటు మంత్రులను ప్రత్యేక ఆహ్వానితులుగా ప్రకటించారు.

## జిటిఎఫ్ఎజే కమిటీలో

# జెండగూడా వాసికి చోటు

**ఆసిఫాబాద్, మే 29 (ప్రభాత సమాచారం)**



గద్దర్ తెలంగాణ ఫిలిం అవార్డు జ్యూరీ కమి టీలో ఆసిఫాబాద్ మండలం జెండా గుడా గ్రా మానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ లక్ష్మీనారా యణను ప్రభుత్వం ఎంపిక చేసింది. హైదరా బాద్‌లో గురువారం అవార్డును ప్రభుత్వం ప్రక టించింది. 20 ఏళ్లకు పైగా జర్నలిస్టుగా పని చేసిన తనను ప్రభుత్వం గుర్తించి కమిటీలో స్థానం కల్పించినందుకు లక్ష్మీనారాయణ సంతోషం వ్యక్తం చేశారు. కమి టీ నియామకం అనంతరం సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్ర మార్కను మర్యాదపూర్వకంగా కలిసినట్లు ఆయన తెలిపారు.

విలేకరులు కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ప్రభాత సమాచారం తెలుగు దినపత్రికకు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పని చేయుటకు జిల్లాల వారిగా సాఫ్ట్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలు, మండలాల వారిగా విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY



# ఆదిలాబాద్ ఆర్టీసీ ఆర్ఎంగా భవానీ ప్రసాద్

**ఆదిలాబాద్, మే 29 (ప్రభాత సమాచారం)**



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఆర్టీసీ రీజినల్ మేనేజర్‌గా ఎస్.భవానీ ప్రసాద్ నియమితులయ్యారు. గురువారం ఆదిలాబాద్ ఆర్టీసీ రీజినల్ కార్యాలయంలో ఆయన బాధ్యతలు చేపట్టారు. మహబూబ్‌నగర్ డిప్యూటీ ఆర్ ఎంగా విధులు నిర్వహించిన ఆయన ఆర్ఎంగా పదో న్నతిపై ఆదిలాబాద్ రీజినల్‌కు వచ్చారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులకు అందు బాటులో ఉండి కార్మికుల సమస్యల సమస్యల పరిష్కా రానికి కృషి చేస్తానన్నారు. అదే విధంగా ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించే విధంగా చర్యలు తీసుకుంటానన్నారు. అదిలాబాద్ రీజియన్ ఆర్టీసీని రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలపడమే లక్ష్యంగా పని చేస్తానని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయనకు కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలి పారు. అంతకు ముందు ఆయన జిల్లా కలెక్టర్ రాజర్షిషాను మర్యాదపూర్వకంగా కలిశారు.

# 'పొట్టేల్' సినిమాకు గద్దర్ అవార్డు

**నిర్మల్, మే 29 (ప్రభాత సమాచారం)**

జిల్లా కేంద్రానికి చెందిన సాహిత్ మోత్కూరి దర్శకత్వం వహించిన పొట్టేల్ సినిమాకు గద్దర్ అవార్డు లభించింది. గురువారం ప్రభుత్వం గద్దర్ అవా ర్డులను ప్రకటించగా పొట్టేల్ సినిమాకు 'సెకండ్ బెస్ట్ ఫీచర్ ఫిల్మ్' అవార్డు దక్కింది. జిల్లా కేంద్రంలోని ప్రియదర్శినగర్‌లో నివాసముండే జానకి, ధర్మగౌడ్ కుమారుడు సాహిత్ దర్శకత్వం వహించగా అక్టోబర్ 25న చిత్రం విడుదలై విజయం సాధించింది. సాహిత్ దర్శకత్వం వహించిన సినిమా 'సవారి'కికూడా 2020లో ఉత్తమ క్రిటిక్స్ అవార్డు లభించింది.



